/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

అమరావతి
బుధవారం
30-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 236
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, బుధవారం, తిథి : చతుర్దశి ఉ.10.58 వరకు, నక్షత్రం: ధనిష్ట, సా:08.46 వరకు, వర్జ్యం: తె.03.04-04.28 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.52-12.41 వరకు, రాహుకాలం: మ.12.16-01.49 వరకు




**12 ఏళ్ల ఆయుర్దాయం ఖతం..**

ఢిల్లీ వాసులకు పొంచి ఉన్న ప్రమాదం..

కాలుష్య నగరంగా ఢిల్లీ నమోదు

వివరాలు.. 2లో

---



## చంద్రుడిపై ఆక్సిజన్ ఆనవాళ్ళు

చంద్రుని దక్షిణ ధ్రువంపై సల్ఫర్ ఉనికి

కీలక ఆనవాళ్ళు గుర్తించిన ప్రజ్ఞాన్ రోవర్

జాబిల్లిపై విజయవంతంగా పయనిస్తోన్న ప్రజ్ఞాన్ రోవర్

ప్రజ్ఞాన్ కదలికలపై ఇస్రో సంచలన ప్రకటన

2

---



## అది వారికున్న అలవాటే..

వారు అనుకుంటే అయిపోతుందా?

అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమే..

ఆర్టికల్-370 రద్దు అతి పెద్ద విజయం

చైనా కొత్త మ్యాప్‌పై మంత్రి జయశంకర్ కీలక వ్యాఖ్యలు

వివరాలు.. 2లో

---




## జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా..?

జమ్మూ కశ్మీర్‌పై అతి త్వరంలో కేంద్రం కీలక నిర్ణయం

కేంద్ర ప్రకటనతో రాష్ట్రంగా మారిపోనున్న జమ్మూకశ్మీర్

రెండు రోజుల్లో ప్రకటన చేయనున్న కేంద్ర ప్రభుత్వం

జమ్మూ కశ్మీర్‌కు 'యూటీ' హోదా శాశ్వతం కాదు: కేంద్రం

2

---

**మంచిమాట**

మనిషిలోని ఉత్సాహం
పగటి వెలుతురును
ప్రసరింపజేస్తుంది.
అంతేకాక మనస్సును
నిరంతం పవిత్రతతో
నింపుతుంది.

**శుభోదయం**

---

# గ్యాస్ సిలిండర్‌పై రూ.200 తగ్గింపు





దేశ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్

వంట గ్యాస్ ధరలు తగ్గించిన కేంద్ర ప్రభుత్వం

మహిళలకు రాఖీ గిఫ్ట్‌గా తగ్గించిన గ్యాస్ ధర

కేంద్ర కేబినెట్ భేటీలో నిర్ణయం

ఉజ్వల్ స్కీమ్ కింద కనెక్షన్లకు 400 రాయితీ

7.5 మిలియన్ కొత్త గ్యాస్ కనెక్షన్లకు ఆమోదం

కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడి

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 29, (మనం న్యూస్):**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల తాయిలాలకు దిగింది. పలు రాష్ట్రాల్లో ఎన్నికలు, వచ్చేయేడు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వంటగ్యాస్ ధరను భారీగా తగ్గించింది. గతంలో ఎప్పుడూ పెంచుతూ పోతయిన గ్యాస్ ధరలు ఇప్పుడు దిగొచ్చాయి. రక్షాబంధన్ సందర్భంగా దేశ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఈ మేరకు కేంద్ర

..మిగతా 2లో

### ఇది ఎన్నికల లాలీపాప్



బీజేపీకి ఓట్లు తగ్గుతాయి.. అందుకే

ఎన్నికల కానుకల పంపిణీ మొదలైంది

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే

2



### ఇది భారతదేశం యొక్క శక్తి! :దీదీ

---




## డ్రాగన్ దౌర్జన్యం

చైనా మరోమారు దుందుడుకు చర్య

భారత్ భూభాగాలతో దేశ పటం విడుదల

సర్జికల్ స్ట్రైక్ చేసే దమ్ము మోదీకి ఉందా?

కేంద్రం మౌనంపై మండిపడ్డ రాహుల్, సంజయ్ రౌత్

రాహుల్ చెప్పింది నిజమే! : సంజయ్ రౌత్

**న్యూఢిల్లీ, ఆగస్టు 29 :** చైనా మరోమారు తన దుందుడుకుతనాన్ని ప్రదర్శించింది. భారత్‌లోని భాగాలను తమ పటంలో చూపి తెంపరితనం ప్రదర్శించింది. భారత్‌లో అంతర్భాగమైన అరుణాచల్ ప్రదేశ్, ఆక్సాయ్‌చిన్‌లను తమ భూభాగాలు చూపుతూ డ్రాగన్ దేశం చైనా అధికారిక మ్యాప్‌ను విడుదల చేసింది. ఇందులో అరుణాచల్ ప్రదేశ్ దక్షిణ టిబెట్‌లో భాగమని పేర్కొంది. ఆక్సాయ్ చిన్ ప్రాంతాన్ని సైతం చైనా తన మ్యాప్‌లో చేర్చింది. ఆక్సాయ్ చిన్‌ను చైనా 1962లో ఆక్రమించింది. వీటితో పాటు తైవాన్, దక్షిణ చైనా సముద్రం కూడా ఈ మ్యాప్‌లో చైనా సరిహద్దులో భాగంగా చూపించింది. ఈ

..మిగతా 2లో

---

# టీడీపీకి భారీ షాక్..

సీఎం జగన్ సమక్షంలో వైసీపీలోకి మాజీ ఎమ్మెల్యే

పార్టీలో చేరిన మలశాల భరత్‌కుమార్ కుటుంబం

వైసీపీలోకి కండువా కప్పి ఆహ్వానించిన సీఎం జగన్



**అమరావతి, ఆగస్టు 29 (మనం న్యూస్):** టీడీపీ పార్టీకి భారీ షాక్ తగిలింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో టీడీపీ సీనియర్ నాయకులు వైఎస్సార్సీపీలో జాయిన్ అయ్యారు. వైఎస్సార్సీపీ పార్టీ కండువా కప్పి సీఎం జగన్ వారిని పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి అనకాపల్లి టీడీపీ నేత మలశాల భరత్ కుమార్, తల్లిదండ్రులు రమణారావు (విశాఖ డెయిరీ డైరెక్టర్), ధనమ్మ (మాజీ ఎంపీపీ) చేరారు. ఈ సందర్భంగా భరత్‌మార్‌తో పాటు వైఎస్ఆర్సీపీలో చేరిన గంగుపాం నాగేశ్వరరావు (మాజీ డీసీఎంఎస్ చైర్మన్), మలశాల కుమార్ రాజా (విశాఖ జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి) ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ పాల్గొన్నారు.

ఇక, సీఎం వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన విజయనగరం జిల్లా రాజాంకు చెందిన టీడీపీ మాజీ ఎమ్మెల్యే తలే భద్రయ్య, ఆయన తనయుడు డాక్టర్ తలే రాజేష్ ఉన్నారు. పాలకొండ నియోజకవర్గం నుంచి టీడీపీలో రెండు సార్లు గెలుపొందిన తలే భద్రయ్య (1985, 1994), ఏపీపీఎస్సీ సభ్యుడిగా ఆరేళ్ళ పాటు భద్రయ్య పని చేశారు. ఈ

..మిగతా 2లో

---

# తెలంగాణలో టీడీపీ ఒంటరి పోరు

అన్ని స్థానాల్లో పోటీ చేస్తాం

ఏ పార్టీతోనూ పొత్తులు ఉండవు : బాబు

ఆంధ్రప్రదేశ్‌లో సమయాను కూలంగా నిర్ణయం తీసుకుంటాం

ఏపీకి ఉన్న అతిపెద్ద సమస్య జగనే

విభజన గాయాలకంటే దారుణంగా జగన్ రాష్ట్రాన్ని నాశనం చేశారు

టీడీపీ అధినేత చంద్రబాబు



**న్యూఢిల్లీ/అమరావతి/హైదరాబాద్, ఆగస్టు 29 (మనం న్యూస్):** వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ఏ పార్టీలతో పొత్తులు పెట్టుకోకుండా ఒంటరిగా పోటీచేయాలని నిర్ణయించింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలపై టీడీపీ దృష్టిసారించింది. అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ఓ కమిటీని నియమించిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తాజాగా తెలంగాణలో పోటీ చేసే స్థానాల సంఖ్యపై స్పష్టత ఇచ్చారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో టీడీపీ అధినేత మాట్లాడుతూ.. తెలంగాణలో అన్ని స్థానాల్లో పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. ఈ అంశంపై చంద్రబాబు స్పందించారు. ఢిల్లీలో చంద్రబాబు మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఈ సందర్భంగా పొత్తుల అంశంపై స్పష్టత ఇచ్చారు. తెలంగాణలో టీడీపీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఏ పార్టీతోనూ పొత్తులు ఉండవని స్పష్టం చేశారు. ఇప్పటికే ఆలస్యం అయిందని పార్టీ బలంగా ఉన్న చోట నేతలందరూ విస్తృతంగా పర్యటించాలని సూచించారు. ఇప్పటికే

..మిగతా 2లో

---

## సీఎం జగన్‌తో నావికాదళ కమాండర్ భేటీ



**అమరావతి, ఆగస్టు 29 (మనం న్యూస్):** సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని తూర్పు నావికా దళం ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ ఛీఫ్, వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్ (ఏవీఎస్ఎమ్, విఎస్ఎమ్) మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల ఈఎన్‌సీ ఛీఫ్‌గా రాజేష్ పెంధార్కర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ క్రమంలో మంగళవారం క్యాంప్ ఆఫీసులో సీఎం జగన్‌తో రాజేష్ పెంధార్కర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ రాజేష్

..మిగతా 2లో

---



## ఇసుక దోపిడిపై సత్యాగ్రహ దీక్ష

ఇసుకలో వైసీపీ నేతలు రూ.40 వేల కోట్లు దోచారు

ఇసుక అక్రమాలపై టిడిపి రెండోరోజూ ఆందోళన

ఆయా జిల్లాల్లో ఆందోళనలో పాల్గొన్న నేతలు

తహసిల్దార్, పోలీస్ స్టేషన్లలో వినతిపత్రాలు అందచేత

**అమరావతి, ఆగస్టు 29 (మనం న్యూస్):** ఇసుక అక్రమాలపై టిడిపి వరుసగా రెండోరోజూ ఆందోళనలు కొనసాగించింది. వేమూరు నియోజకవర్గంలో ఇసుక అక్రమ తవ్వకాలపై మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు పోరాటం చేస్తున్నారు. సత్యాగ్రహ దీక్షల పేరుతో రీచ్‌ల వద్ద సోమవారం టీడీపీ ఆందోళన చేసింది. మంగళవారం కొల్లూరు తహశీల్దార్, పోలీసు స్టేషన్లలో వినతి పత్రాలను అందజేసింది. పోలీసుల తీరుపై కొల్లూరులో టీడీపీ ఆందోళనకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే ఇసుక అక్రమ తవ్వకాలపై పోరాటం చేస్తున్న నక్కా ఆనందబాబును, టీడీపీ నేతలను కొల్లూరు రాకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. దీంతో

..మిగతా 2లో

---

## ఆరు నెలల్లో ఎన్నికలు వస్తాయి..

ఎవరి సత్తా ఏంటో తెలుస్తుంది..!

మంత్రి బొత్స సత్యనారాయణ



వివరాలు.. 2లో

---

## ఎన్టీఆర్ బొమ్మతో బాబు రాజకీయం

ఎన్టీఆర్‌కు ప్రత్యేక గుర్తింపు కావాలనే ఆలోచన బాబుకు లేదు: మంత్రి సీదిరి

వివరాలు.. 2లో

---



92 రోజులు ఉద్యమం చేసిన

## చరిత్ర మాది

జీపీఎస్‌పై మంత్రుల కమిటీ సమావేశాన్ని బహిష్కరించిన ఉపాధ్యాయ సంఘాలు

50 శాతం పింఛను ఇస్తామని చెబితేనే చర్చలకు వచ్చాం

చర్చలకు రావాలా.. వద్దా.. అనేది ఉపాధ్యాయ సంఘాల ఇష్టం

పీఆర్సీ చర్చల్లో ఉపాధ్యాయ సంఘాలు పాల్గొన్నాయి కదా!

ఓపీఎస్ ఇచ్చే వరకు మా ఉద్యమం కొనసాగుతుంది : బొప్పరాజు

వివరాలు.. 2లో

## డ్రాగన్ దౌర్జన్యం

(మొదటిపేజీ తరువాయి)

మ్యాప్‌ను ఆ దేశ సహజ వనరుల మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. సర్వేయింగ్ అండ్ మ్యాపింగ్ పబ్లిసిటీ డే, నేషనల్ మ్యాపింగ్ అవేర్‌నెస్ పబ్లిసిటీ వీక్ సందర్భంగా ఈ మ్యాప్ విడుదల చేసింది డ్రాగన్ దేశం. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ గతంలో భారత్‌లోని ఒక్క అంగుళం భూమిని సైతం చైనా ఆక్రమించలే దన్న కేంద్రం వాదన ఏమాత్రం సరికాదన్నారు. భారత భూభాగాన్ని చైనా ఆక్రమించిందని, ఇది తీవ్ర ఆందోళన కలిగించే విషయమని రాహుల్ పేర్కొన్నారు. చైనా మన భూమిని ఆక్రమిస్తుంటే స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారని, చైనా సైనికులు తమ పచ్చిక బయళ్లను లాక్కున్నారని, అయితే.. అంగుళం భూమిని సైతం తీసుకోలేదని ప్రధాని చెబుతున్నారని, ఇది నిజం కాదంటూ రాహుల్ వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంపై శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ కేంద్రంపై మండిపడ్డారు. లడఖ్‌పై రాహుల్ చేసిన వ్యాఖ్యలు సరైనవేనని, కేంద్ర ప్రభుత్వానికి దమ్ము, ధైర్యం ఉంటే చైనాపై సర్జికల్ స్ట్రయిక్స్ చేసి చూపాలని సంజయ్ రౌత్ సవాల్ విసిరారు. లడఖ్‌లోని పాంగాంగ్ వ్యాలీలోకి చైనా ప్రవేశించిందని, అరుణాచల్ ప్రదేశ్‌లోకి ప్రవేశించేందుకు చైనా ప్రయత్నిస్తుందన్న రాహుల్ వ్యాఖ్యలు సరైనవేనన్నారు. ఇటీవల బ్రిక్స్ సదస్సుకు హాజరైన ప్రధాని మోదీ అక్కడ చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌ను కలిశారని, ఆ తర్వాత ఆ దేశం మ్యాప్‌ను విడుదల చేసిందని ఆరోపించారు. ఈ నెల 28న చైనా కొత్త మ్యాప్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే.

**రాహుల్ చెప్పింది నిజమే! : సంజయ్ రౌత్**

'చైనాపై దమ్ము, ధైర్యం ఉంటే చైనాపై సర్జికల్ స్ట్రైక్ చేయండి. ప్రధాని మోదీ ఈ విషయంపై దృష్టి సారించాలి. ఇటీవలె మోదీ బ్రిక్స్ సదస్సులో పాల్గొన్నారు. అక్కడ చైనా అధికారులను ఆలింగనం కూడా చేసుకున్నారు. ఈ దృశ్యాలు మా మనసులను గాయపరిచాయి. ఇది జరిగిన కొద్ది రోజులకే చైనా ఈ మ్యాప్‌ను విడుదల చేసింది. భారత్లోకి చైనా ప్రవేశించిందటూ రాహుల్ గాంధీ ముందే చెప్పారు. లద్దాఖ్లోని పాంగాంగ్ సరస్సు వద్ద మన భూభాగాన్ని చైనా కాజేసిందని రాహుల్ చెప్పింది నిజమే' నని వ్యాఖ్యానించారు.

## అది వారికున్న అలవాటే..

న్యూఢిల్లీ, ఆగస్టు 29 : భారత భూభాగాలను తమ అధికారిక మ్యాప్‌లో కలువుకుని చైనా విడుదల చేసిన మ్యాప్‌పై రాజకీయ దుమారం చెలరేగుతోంది. ఈ నేపథ్యంలో భారత విదేశాంగ శాఖ మంత్రి జయశంకర్ స్పందిస్తూ అది వారికున్న పాత ఆలవాటేనని అన్నారు. చైనా మంగళవారం విడుదల చేసిన 2023కు సంబంధించిన అధికారిక మ్యాప్‌లో కొన్ని పరాయి దేశాలకు సంబంధించిన భూభాగాలను కలిపేసుకుంది. ఈ మ్యాప్‌లో అరుణాచల్ ప్రదేశ్, అక్సాయి చిన్ వంటి భూభాగాలతో పాటు తైవాన్, దక్షిణా చైనా సముద్రాన్ని కూడా తమ దేశంలో కలుపుకుంది. ఇదే విషయంపై భారత విదేశాంగ శాఖామంత్రి జయశంకర్‌ను ప్రశ్నించగా అయన మాట్లాడుతూ.. దీనివలన చైనాకు ఒరిగే ప్రయోజనమేమీ లేదని చెబుతూనే అరుణాచల్ ప్రదేశ్ ఇప్పటికీ ఎప్పటికీ భారత భూభాగమేనని అన్నారు. తమవి కాని ప్రాంతాలు తమవని చెప్పుకోవడం సరైన పద్ధతి కాదు. మా ప్రభుత్వం అరుణాచల్ ప్రదేశ్‌పై పూర్తి స్పష్టతతో ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఆర్టికల్-370 రద్దు మా ప్రభుత్వం సాధించిన అతి పెద్ద విజయమన్నారు. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా తొలగించడం వెనుక చాలా కారణాలున్నాయి.. దాని వలన ఆ ప్రాంతానికి కలిగిన ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయని దీనిని కూడా రాజకీయం చేసే ప్రయత్నం చేశారన్నారు. ఈ ఐదేళ్ళలో మేము ఏమి సాధించామంటే కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితులను కూడా సమర్ధవంతంగా ఎదుర్కొన్నామని చెబుతానని అన్నారు.

## చంద్రుడిపై 'సల్ఫర్'..

బెంగుళూరు, ఆగస్టు 29 : శివ శక్తి పాయింట్ వద్దనున్న ల్యాండర్ నుండి జాబిల్లి నేలపైకి జారుకున్న రోవర్ మరుక్షణం నుంచే కర్తవ్య నిర్వహణలో నిమగ్నమైంది. ప్రజ్ఞాన్ రోవర్ చంద్రునిపై జీవానికి అత్యంత ముఖ్యమైనదిగా భావించే ఈ మూలకాన్ని కనుగొంది. ప్రజ్ఞాన్ రోవర్ ద్వారా చంద్రుడిపై ఆక్సిజన్ ఉన్నట్లు నిర్ధారణ అయిందని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మంగళవారం తెలిపింది. ప్రజ్ఞాన్ రోవర్‌లో అమర్చిన 'లేజర్-ఇండస్డ్ బ్రేక్‌డౌన్ స్పెక్ట్రోస్కోప్' పరికరం ద్వారా ఆక్సిజన్ కనుగొనబడింది. చంద్రుని దక్షిణ ధ్రువం దగ్గర సల్ఫర్ ఉనికిని కూడా రోవర్ నిర్ధారించింది. ఈ నేపథ్యంలో చంద్రుడిపై ఇస్రో సంచలన ప్రకటన చేసింది. చంద్రునిపై ల్యాండ్ అయిన చంద్రయాన్ 3 రోవర్ కీలక విషయాలను రాబడుతూ సమాచారం మొత్తం ఇస్రోకు పంపుతోంది. కీలక సమాచారం పంపిన ప్రజ్ఞాన్ రోవర్.. చంద్రుడిపై ఆక్సిజన్ ఆనవాళ్లు ఉన్నట్లు గుర్తించిందని ఇస్రో తెలిపింది. అలాగే చంద్రుడిపై పలు ఖనిజాలు, మాంగనీస్, అల్యూమినియం, సల్ఫర్, సిలికాన్ ఆనవాళ్లు ఉన్నట్లు గుర్తించగా, హైడ్రోజన్ ఆనవాళ్ల కోసం గుర్తించే పనిలో రోవర్ ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇస్రో విడుదల చేసిన ఒక ప్రకటనలో, చంద్రయాన్ -3 ప్రజ్ఞాన్ రోవర్‌లో అమర్చిన ఎల్ఐబిఎస్ పరికరం ద్వారా మొదటిసారిగా దక్షిణ ధవం వద్ద చంద్రుని ఉపరితలం నిర్మాణాన్ని పరిశోధించామని చెప్పారు. ఈ సమయంలో దక్షిణ ధవం వద్ద సల్ఫర్ ఉనికిని కూడా నిర్ధారించారు. రోవర్ స్పెక్ట్రోస్కోప్ అల్యూమినియం, కాల్షియం, ఇనుము, క్రోమియం, టైటానియం, మాంగనీస్, సిలికాన్, ఆక్సిజన్‌లను ఊహించినట్లుగా గుర్తించిందని ఇస్రో తెలిపింది. ప్రస్తుతం హైడ్రోజన్ కోసం అన్వేషణ జరుగుతోందని ఇస్రో తెలిపింది.

## 12 ఏళ్ల ఆయుర్దాయం ఖతం..

న్యూఢిల్లీ, ఆగస్టు 29 : ప్రపంచంలోనే అత్యంత అధిక కాలుష్యం ఉన్న నగరంగా ఢిల్లీ నమోదు అయ్యింది. ఇక ఆ నగరంలో నివసిస్తున్న ప్రజల ఆయుష్షు 12 ఏళ్లు తగ్గిపోనున్నట్లు స్టడీ పేర్కొన్నది. చికాగోలోని ఎనర్జీ పాలసీ ఇన్స్‌టిట్యూట్ ఎయిర్ క్వాలిటీ లైఫ్ ఇండెక్స్‌పై డేటాను రిలీజ్ చేసింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన సగటు ఆరోగ్య స్థాయి కన్నా ఎక్కువ స్థాయిలో కాలుష్యం ఉన్నట్లు తెలిపారు. దేశంలో 67 శాతం మంది తీవ్ర కాలుష్య పరిస్థితుల్లోనే రోజులు గడుపుతున్నట్లు తెలిపారు. పంజాబ్‌లోని పఠాన్‌కోట్ ప్రాంతంలో పార్టికులేట్ పొల్యూషన్ డబ్ల్యూహెచ్‌వో సూచించిన స్థాయి కన్నా ఏడు రెట్లు ఎక్కువగా ఉంది. ఒకవేళ కాలుష్య తీవ్రత ఇదే స్థాయిలో కొనసాగితే అప్పుడు జీవితకాలం 3.1 సంవత్సరాలు తగ్గనున్నదని రిపోర్టు తెలిపింది. ఢిల్లీ ప్రాంతంలో మిగితా దేశంతో పోలిస్తే సాంద్రత మూడు రెట్లు ఎక్కువగా ఉందని రిపోర్టులో తెలిపారు. వాహనాలు, నిర్మాణాలు, వ్యవసాయం వల్ల కూడా కాలుష్యం అధికంగా ఉన్నట్లు గుర్తించారు. కాలుష్య వాయువులను పీల్చడం వల్ల బంగ్లాదేశ్, ఇండియా, పాకిస్థాన్, చైనా, నైజీరియా, ఇండోనేషియా దేశాల ప్రజలు ఆరేళ్ల వరకు తమ జీవితకాలాన్ని కోల్పోనున్నట్లు అంచనా వేస్తున్నారు.

# గ్యాస్ సిలిండర్లపై రూ.200 తగ్గింపు

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించింది. ఒక్కో సిలిండర్‌పై రూ.200 వరకు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పరిధిలోని వారికి రూ.400 వరకు లబ్ధి చేకూరుతుందని తెలిపింది. ఇతరులకు రూ.200 వరకు ఆదా అవ్వనుంది. ప్రస్తుత తగ్గింపుతో కేంద్ర ప్రభుత్వానికి 2022-23లో రూ.6100 కోట్లు, 2023-24లో రూ.7,680 కోట్ల భారం పడుతుందని అంచనా. అంతే కాకుండా ఉజ్వల పథకం కింద 7.5 మిలియన్ కొత్త గ్యాస్ కనెక్షన్లకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాఖీ పండుగ, ఓనమ్ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరను రూ.200 తగ్గించింది. ఉజ్వల యోజన కింద రూ.200 అదనపు సిబ్సిడీని పొడగించింది. దాంతో 73 లక్షల మహిళలకు ప్రయోజనం కలగనుందని కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖా మంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. అంతేకాకుండా ఉజ్వల స్కీమ్ కింద మరో 75 లక్షల కొత్త కనెక్షన్లు ఇస్తామని వెల్లడించారు. అంతేకాకుండా కొన్ని నెలలుగా రష్యా నుంచి అతి తక్కువ ధరకే క్రూడాయిల్ కొనుగోలు చేస్తోంది. మార్కెట్లో బ్యారెల్ క్రూడాయిల్ ధర 90100 డాలర్లు పలుకుతుండగా రష్యా నుంచి 70 డాలర్లకే దిగుమతి చేసుకుంటోంది. దీంతో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు లాభాలు ఆర్జించాయి. ఇప్పుడు ఆ ప్రయోజనాన్ని ప్రజలకు బదిలీ చేస్తున్నారు. 2023 జులైలో రిటైల్ ఇన్‌ఫ్లేషన్ 7.44 శాతంగా నమోదైంది. 15 నెలల గరిష్ఠానికి చేరుకుంది. మరింత పెరిగితే ఇబ్బందులు తప్పవు. అందుకే గ్యాస్ సిలిండర్ ధర తగ్గిస్తే కొంత ఉపశమనం లభిస్తుందని మోదీ సర్కారు భావించింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేబినెట్ కమిటీ అతి త్వరలోనే గ్యాస్ సిలిండర్ల ధరను తగ్గించబోతోందని నేటి మధ్యాహ్నం వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ప్రధాన మంత్రి ఉజ్వల యోజనా పథకం లబ్ధిదారులకు ఈ ప్రయోజనం దక్కనుంది. ఇప్పటికే కేంద్రం ఎల్పీజీ సిలిండర్లపై రూ.200 రాయితీ ఇస్తోంది. ఇప్పుడు అదనంగా రూ.200 వరకు తగ్గించనుంది. దాంతో పీఎంయూవై లబ్ధిదారులు ఒక్కో సిలిండర్‌పై రూ.400 వరకు ఆదా చేసుకోవచ్చు. ఉజ్వలా పథకం లబ్ధిదారులకు ఏడాది పాటు రూ.200 వరకు సబ్సిడీ పొడగిస్తూ 2023 మార్చిలోనే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. గ్రామీణ ప్రజలు, పేదలకు ఎల్పీజీ అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో కేంద్రం 2016లో ప్రధాన మంత్రి ఉజ్వలా యోజనను ఆరంభించింది. ఎలాంటి డిపాజిట్లు లేకుండా వీరికి ఉచిత గ్యాస్ కనెక్షన్ ఇచ్చింది. అర్హులైన లబ్ధిదారులకు ఒక్కో సిలిండర్‌పై సబ్సిడీని బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్ చేస్తోంది. ఆగస్టు నెలారంభంలో వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరలను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు సవరించాయి. 19 కిలోల ఎల్పీజీ బండపై రూ.99.75 తగ్గించింది. దాంతో ఢిల్లీలో వాణిజ్య సిలిండర్ ధర రూ.1680కి చేరుకుంది. అయితే 14.2 కిలోల గృహ అవసరాల సిలిండర్ ధరను మార్చి ఒకటి నుంచి తగ్గించలేదు. ప్రస్తుతం సబ్సిడీయేతర సిలిండర్ రూ.1100 నుంచి రూ.1120 వరకు ఉంటోంది. బహుశా సెప్టెంబర్ ఒకటి నుంచి డొమస్టిక్ సిలిండర్ల ధరలు తగ్గుతాయని అంచనా. 2016లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన ప్రధాన్ మంత్రి ఉజ్వల యోజన కింద దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న (బిలో పావర్టీ లైన్) కుటుంబాల మహిళల కోసం 50 మిలియన్ల ఎల్పీజీ కనెక్షన్లను పంపిణీ చేయడానికి ప్రారంభించారు.

### ఇది భారతదేశం యొక్క శక్తి!

**కేంద్రం గ్యాస్ ధరను తగ్గించడంపై దీదీ విసుర్లు..**

కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఎల్పిజి గ్యాస్ సిలిండర్ ధరను రూ.200 తగ్గించడంపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ విరుచుకుపడ్డారు. విపక్షాల కూటమి 'ఇండియా' రెండు సమావేశాలు జరిగాయని, అందుకే కేంద్రంలో ఉన్న బీజేపీ ధరలు తగ్గించాయని వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మమతా సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'గత రెండు నెలల్లో ఇప్పటివరకు, 'భారత్' కూటమి యొక్క రెండు సమావేశాలు మాత్రమే జరిగాయి, ఈ రోజు మనం ఎల్పిజి గ్యాస్ ధరను రూ.200 తగ్గించడం చూస్తున్నాము. 'ఇది భారతదేశం యొక్క శక్తి! అని రాసుకొచ్చారు. ఈ పోస్టును ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కూడా సోషల్ మీడియాలో పోస్ట్ చేసారు.

### ఇది ఎన్నికల లాలీపాప్

**గ్యాస్ ధర తగ్గింపుపై ఖర్గే విమర్శలు..**

కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరలను రూ.200 తగ్గించడంపై రాజకీయాలు మొదలయ్యాయి. అధికార పార్టీ.. రక్షా బంధన్కు ముందు దేశంలోని సోదరీమణులకు ప్రధాని మోడీ ఇచ్చిన బహుమతి అని అటుండగా.. మరోవైపు కాంగ్రెస్‌తో సహా ప్రతిపక్ష కూటమి ఎన్నికల బహుమతిగా విమర్శలు చేస్తోంది. మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే.. ఇది ఎన్నికల లాలీపాప్‌గా అభివర్ణించారు. అది ఇప్పట్లో పనికి రాదని అన్నారు. ఎప్పుడైతే బీజేపీకి ఓట్లు తగ్గుతాయో.. ఎన్నికల కానుకల పంపిణీ మొదలైందని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ట్వీట్లో పేర్కొన్నారు. ఇది తల్లులు మరియు సోదరీమణుల కోసం చూపించే గుడ్విల్ అని ఆయన అన్నారు. గత 9 ఏళ్లలో బీజేపీ ప్రభుత్వం సిలిండర్ ధరను రూ.400 నుంచి రూ.1100కి పెంచిందని తెలిపారు. ద్రవ్యోల్బణం సామాన్యుడి జీవితాన్ని నాశనం చేస్తున్నప్పుడు, మీకు ఏ బహుమతి గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. 200 రూపాయల సబ్సిడీ ఇచ్చి దేశంలోని కష్టాల్లో ఉన్న ప్రజల కోపాన్ని తగ్గించలేమన్న విషయాన్ని ప్రభుత్వం తెలుసుకోవాలని ఖర్గే సూచించారు. ఈసారి ద్రవ్యోల్బణాన్ని అధిగమించేందుకు బీజేపీకి మార్గాన్ని చూపడం ఒక్కటే ఆప్షన్గా ప్రజలు నిర్ణయించుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చాలా రాష్ట్రాల్లో కేవలం రూ.500లకే పేదలకు సిలిండర్లు ఇవ్వబోతోందని.. ఇది రాజసాన్‌లో కూడా అమలు చేశామని పేర్కొన్నారు. ఈ ఏడాది చివర్లో మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్, రాజస్థాన్, తెలంగాణ, మిజోరాం రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీని తర్వాత వచ్చే ఏడాది ప్రారంభంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. అందుకే ఎన్నికలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం చేసిన ఈ ప్రకటనను విపక్షాలు చూస్తున్నాయి. అయితే ఇది రక్షా బంధన్ నాడు దేశవ్యాప్తంగా ఉన్న తల్లులు, సోదరీమణులకు ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన కానుక అని అధికార పార్టీ నేతలు, కేంద్ర మంత్రులు చెబుతున్నారు.

# ఇసుక దోపిడిపై సత్యాగ్రహ దీక్ష

(మొదటిపేజీ తరువాయి)

ఆనందబాబు సహా టీడీపీ నేతలు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక మాఫీయాకు అధికారులు కొమ్ము కాస్తున్నారంటూ నక్కా ఆనందబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక అక్రమ తవ్వకాలపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. వైసీపీ నాయకులు చేస్తున్న ఇసుక దోపిడీ పై నిరసన కార్యక్రమాలలో భాగంగా రెండో రోజు మంగళవారం ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయంలో మాజీ మంత్రి దేవినేని ఉమ మహేశ్వరరావు, టీడీపీ శ్రేణులు వినతిపత్రం సమర్పించారు. అనంతరం దేవినేని ఉమ మీడియాతో మాట్లాడుతూ.. ఇసుక దందాతో కోట్లాది రూపాయల దోపిడీ జరుగుతోందని, జేపీ సంస్థ ముసుగులో సీఎం జగన్ అక్రమ ఇసుక దందా నిర్వహిస్తూ కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దోచుకుతింటున్నారని ఆరోపించారు. జేపీ వెంచర్స్‌తో ఒప్పందం ముగిసినా, జీఎస్టీ నెంబర్ సస్పెండ్ అయినా.. అదే కంపెనీ పేరుతో ఇసుక తవ్వకాలు ఎలా జరుగుతున్నాయని ప్రశ్నించారు. నాలుగేళ్లలో 40 కోట్ల టన్నుల ఇసుకతవ్వి రూ.40 వేల కోట్లు దోచేసి.. ముఖ్యమంత్రి ఇసుకాసురుడుగా మారారన్నారు. టీడీపీ ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా ఇసుకను అందించిందని, వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇసుక ధర ఇష్టానుసారంగా పెంచి సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా చేసి, వైసీపీ నాయకులు దోచుకుతింటున్నారని దేవినేని ఉమ మండిపడ్డారు. నిల్వ ఉంచిన అక్రమ ఇసుకకు పర్మిషన్, స్టాకు నిల్వలపై రికార్డులు చూపాలని డిమాండ్ చేశారు.

టెండర్లు పిలవకుండా, కొత్త ఏజెన్సీ ఎంపిక చేయకుండా, ఎన్‌జీటీ విధించిన నిషేధాజ్ఞలను పట్టించుకోకుండా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయన్నారు. అన్ని నియోజకవర్గాల నాయకులంతా కలిసి బుధవారం విజయవాడ ఇబ్రహీంపట్నంలో ఉన్న డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ ప్రధాన కార్యాలయంలో వైసీపీ ఇసుక దోపిడి గురించి టీడీపీ సేకరించిన ఆధారాలను డీఎంజీ డైరెక్టర్‌కు చూపించి వైసీపీ చేస్తున్న ఇసుక దోపిడీని అరికట్టాలని కోరుతూ వినతి పత్రాలు సమర్పిస్తామన్నారు. ఎప్పుడు ఎన్నికలొచ్చిన వైసీపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని దేవినేని ఉమ అన్నారు.

# 92 రోజులు ఉద్యమం చేసిన చరిత్ర మాది

అమరావతి, ఆగస్టు 29 (మనం న్యూస్): గ్యారెంటీడ్ పెన్షన్ స్కీమ్‌పై సచివాలయం రెండో బ్లాక్‌లో మంత్రుల కమిటీ సమావేశం ప్రారంభమైంది. మంత్రులు బొత్స సత్యనారాయణ, బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, సీఎస్ జవహర్‌రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, ఆర్థికశాఖ అధికారులు సమావేశానికి హాజరయ్యారు. జీపీఎస్ విషయంలో ఉద్యోగ సంఘాల మధ్య పంచాయతీ కొనసాగుతుంది. మిగిలిన ఉద్యోగ సంఘాలపై ఏపీసీపీఎస్ సంఘాల నేతలు విమర్శలు గుప్పించారు. తమ వల్లే చలో విజయవాడ కార్యక్రమంలో విజయవంతం అయ్యింది అని ఏపీసీపీఎస్ఎస్ఈఏ నేతలు అంటున్నారు. మిగిలిన ఉద్యోగ సంఘాలు తమను వాడుకుని వదిలేశాయని ఆరోపణలు చేశారు. ఓపీఎస్ మినహా మరో ప్రత్యామ్నాయం అంగీకరించమని వారు పేర్కొన్నారు. ఓపీఎస్ ఇచ్చే వరకు మా ఉద్యమం కొనసాగుతుంది అంటూ వెల్లడించారు. ఇక ఏపీ సచివాలయంలో జీపీఎస్‌పై ఉద్యోగ సంఘాల నేతలతో మంత్రివర్గ ఉపసంఘం సమావేశం ముగిసింది. ఈ మీటింగ్ దాదాపు నాలుగు గంటల పాటు కొనసాగింది. ఈ సందర్భంగా ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ బొప్పరాజు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. 92 రోజుల పాటు ఉద్యమం చేసిన చరిత్ర మాది అని పేర్కొన్నారు. సహ ఉద్యోగ సంఘాల నేతలపై విమర్శలు చేయటం కరెక్ట్ కాదు అంటూ ఆయన పేర్కొన్నారు. జీపీఎస్‌లో 50శాతం పెన్షన్ గ్యారెంటీ, డీఆర్ ఇస్తామనటం సంతోషంగా ఉందని బొప్పరాజు అన్నారు. మొదటి సారి డీఆర్ ఇస్తామని ప్రభుత్వం చెప్పింది.. రిటైర్మెంట్ తర్వాత 60 శాతం వెనక్కి తీసుకోవచ్చు అని ఆయన వెల్లడించారు. ఆ మేరకు పెన్షన్ మొత్తం తగ్గుతుంది.. సీపీఎస్, జీపీఎస్‌లో ఉద్యోగులకు ఆప్షన్ ఉంటుంది.. 10శాతం ఉద్యోగి కాంట్రిబ్యూషన్ అనేది ఉంటుంది అని బొప్పరాజు అన్నారు. ఉద్యోగుల మధ్య వివాదాలు ఉండటం ప్రభుత్వానికి మంచిది కాదని ఆయన చెప్పుకొచ్చారు.

జీపీఎస్‌పై లిఖిత పూర్వక ప్రతిపాదనలు ఇచ్చేందుకు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లోని ఉద్యోగ సంఘాల నేతలు బొప్పరాజు వెంకటేశ్వర్లు, ఆస్కార్‌రావు తదితరులు హాజరయ్యారు. సీపీఎస్ ఉద్యోగ సంఘాల నేతలు సమావేశం వెలుపల వేచి చూస్తున్నారు. ఉపాధ్యాయ సంఘాలు ఈ సమావేశాన్ని బహిష్కరించాయి. జీపీఎస్ ఆర్డినెన్స్‌లోని అంశాలు బయటకు చెప్పకుండా చర్చలేమిటని సీపీఎస్ ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఆరు నెలల్లో ఎన్నికలు వస్తాయి..

అమరావతి, ఆగస్టు 29 (మనం న్యూస్): జీపీఎస్‌పై ఉద్యోగ సంఘాల నేతలతో మంత్రివర్గ ఉపసంఘం సమావేశం ముగిసింది. ఈ మీటింగ్ దాదాపు నాలుగు గంటల పాటు కొనసాగింది. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో మంత్రి బొత్స సత్యనారాయణ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఉద్యోగ సంఘాల నేతలతో సమావేశం సృహుద్భావ వాతావరణంలో జరిగింది అని పేర్కొన్నారు. మేం గేట్లు తెరిస్తే వైసీపీ ఉండదు అని చంద్రబాబు అన్నారు.. చంద్రబాబు ముసలి నక్క, జిత్తులమారివి అని రాష్ట్ర ప్రజలకు తెలుసు అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వెన్నుపోటు పొడిచి చావుకు కారణం.. చంద్రబాబుకు బుర్ర పాడైపోయిందా?.. అంటూ మంత్రి బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ కొట్టుకుపోవడం ఖాయం అని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. సీఎం జగన్ ప్రభుత్వం చేసిన సంక్షేమం పథకాల వల్లే ధైర్యంగా ఈ విషయం చెబుతున్నామని ఆయన వెల్లడించారు. చంద్రబాబు సంయమనం పాటించాలి.. చంద్రబాబు మిమ్మల్ని అనటం, మాతో అనిపించుకోవడం దేనికి?.. వయస్సు కాదు మనిషికి ఆలోచన ఉండాలి అని ఆయన అన్నారు. ఆరు నెలల్లో ఎన్నికలు వస్తాయి కదా.. ఎవరి సత్తా ఏంటో తెలుస్తుంది.. ఢిల్లీలో ఎవరి గేట్ల ముందు ఎవరు తిరుగుతున్నారు? అనేది తెలుస్తుందని మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. ఉద్యోగులకు జగన్ సర్కార్ అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. ఎలాంటి సమస్యలున్నా.. సరే వెంటనే తీర్చేస్తామని ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు.

## ఎన్టీఆర్ బొమ్మతో బాబు రాజకీయం

కాకినాడ, ఆగస్టు 29 (మనం న్యూస్): చంద్రబాబుపై తీవ్ర ఆరోపణలు చేశారు మంత్రి సీదిరి అప్పలరాజు. కుప్పంలో దొంగ ఓట్లతోనే చంద్రబాబు గెలుస్తున్నాడని అన్నారు. చంద్రబాబు.. ఎన్టీఆర్ పేరుమీద స్పాన్సర్డ్ కార్యక్రమం పెట్టి బీజేపీ నేతలతో లాబీయింగ్ చేశాడు అని కామెంట్స్ చేశారు. కాగా, మంత్రి సీదిరి అప్పలరాజు మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. 'కుప్పంలోనే 30-40వేల బోగస్ ఓట్లు ఉన్నాయి. కుప్పంలో దొంగ ఓట్లు పోతాయనే బాబు మొసలికన్నీరు కారుస్తున్నాడు. చాలాసార్లు బీజేపీ అపాయింట్మెంట్ ఇవ్వకపోవడంతో ఎన్టీఆర్ పేరుమీద స్పాన్సర్డ్ కార్యక్రమం పెట్టి బీజేపీ నేతలతో లాబీయింగ్ చేశాడు. ఎన్టీఆర్కు భారతరత్న ఇవ్వాలని ఎందుకు అడగలేదు?. ఎన్టీఆర్ బొమ్మతో ఓట్లు లబ్ధి పొందాలనేదే చంద్రబాబు తాపత్రయం. ఎన్టీఆర్కు ప్రత్యేక గుర్తింపు కావాలనే ఆలోచన బాబుకు లేదు. ఎన్టీఆర్ బొమ్మతో చంద్రబాబుకు రాజకీయాలు మాత్రమే కావాలి. ఇదే సమయంలో విశాఖ మత్స్యకారుల సమస్యలపై కూడా మంత్రి సీదిరి అప్పలరాజు స్పందించారు. విశాఖలో మత్స్యకారుల సమస్య ఈనాటిది కాదు. గత ముప్పై ఏళ్ల కింద ఇచ్చిన హామీ అమలు కాలేదు. విశాఖ మత్స్యకారుల సమస్య పరిష్కారం కోసం కలెక్టర్‌తో మాట్లాడాను. మత్స్యకారులకు ఇళ్ల స్థలాలు నెరవేర్చేందుకు ప్రయత్నిస్తాం' అని తెలిపారు.

## టీడీపీకి భారీ షాక్..

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, పార్టీ విజయనగరం జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు పాల్గొన్నారు.

## తెలంగాణలో టీడీపీ ఒంటరి పోరు

(మొదటిపేజీ తరువాయి)

పోటీపై కమిటీ వేశా మని చెప్పారు. తెలంగాణలో బీజేపీతో పొత్తు ఉంటుందా అన్న ప్రశ్నకు సమయం మించిపోయిందని చంద్రబాబు సమాధానం ఇచ్చారు. ఆంధప్రదేశ్‌లో సమయాను కూలంగా నిర్ణయం తీసుకుంటామని.. పొత్తులపై పొలిట్ బ్యూరోలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఇండియా కూటమికి నాయకుడు లేకపోవడం బీజేపీకి కలిసి వచ్చే అంశమని.. ఇండియా కూటమి ఎలా ముందుకు వెళ్తుందో చూడాల్సి ఉందన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా కోసమే తాను ఎన్డీఏ నుంచి బయటకు వచ్చానని స్పష్టం చేశారు. రాజకీయ అనుభవం ఉన్న వారు ఎవరూ మోదీని విమర్శించడం లేదన్నారు.

టీడీపీ అధినేత చంద్రబాబు ఇంకా మాట్లాడుతూ... ఏపీని ఎలా పునర్నిర్మించాలన్న ఆలోచనలో తాను ఉన్నట్లు తెలిపారు. బీజేపీతో అంతర్గతంగా ఏం చర్చిస్తున్నామనేది ఎవరికీ తెలియదన్నారు. తాను చూడని రాజకీయం లేదని.. దేశ నిర్మాణంలో భాగం కవాలన్నది తన ఉద్దేశ్యమని తెలిపారు. అది ఎలా అనేది కాలం నిర్ణయిస్తుందన్నారు. ప్రత్యేక హోదా కోసమే ఎన్డీయే నుంచి బయటకు వచ్చినట్లు చెప్పుకొచ్చారు. ప్రత్యేక హోదా ప్రజల సెంటిమెంట్ అని అన్నారు. జగన్ ఏపీని సర్వం నాశనం చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న అతిపెద్ద సమస్య సీఎం జగనే చంద్రబాబు విమర్శించారు. జగన్ ఓడిపోతేనే రాష్ట్రం బాగుపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జగన్ విధానాలవల్లే తెలంగాణకు, ఆంధ్రాకు పొంతన లేకుండా పోయిందని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## సీఎం జగన్‌తో నావికాదళ కమాండర్ భేటీ

(మొదటిపేజీ తరువాయి)

పెంధార్కర్‌ను సన్మానించి, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రతిమ అందజేశారు. తూర్పు సముద్ర తీరంలో సముద్ర భద్రతకు సంబంధించి తలెత్తుతున్న సవాళ్ళను అధిగమించేందుకు భారత నావికాదళం చేపట్టిన వివిధ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు వివరించారు వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్. తూర్పు నౌకాదళ కమాండ్ (ఈఎన్‌సీ) ఆధ్వర్యంలో వచ్చే ఫిబ్రవరిలో బహుపాక్షిక నావికా విన్యాసమైన మిలన్ 2024 కు విశాఖపట్నం నగరం ఆతిథ్యం ఇవ్వనుంది. 57 దేశాల నుంచి ప్రముఖులు, నౌకాదళాల భాగస్వామ్యం ఉంటుందని అంచనా, మిలన్ 2024 విశేషాలను సీఎం జగన్ తో పంచుకున్న వైస్ అడ్మిరల్, అడ్మినిస్ట్రేన్ అంశాలపై కూడా సమావేశంలో చర్చించారు. సీఎం వైఎస్ జగన్‌కు ఐఎన్ఎస్ విశాఖపట్నం షిప్ మోడల్‌ను బహూకరించారు కమాండింగ్ ఇన్ ఛీఫ్, వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్. ఈ సందర్భంగా నేవీ ఉన్నతాధికారులు కెప్టెన్ వివిఎస్‌సి రావు (సివిల్ మిలటరీ లైజన్ (అడ్వైజరీ), కెప్టెన్ రోహిత్ కట్టోజు, కమాండర్ వైకె కిషోర్, లెఫ్టినెంట్ సాయికృష్ణ సీఎం జగన్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా..?

న్యూఢిల్లీ, ఆగస్టు 29 : జమ్మూ కశ్మీర్‌పై కేంద్రం కీలక నిర్ణయం తీసుకోనుంది. రాష్ట్ర హోదా కల్పించడంపై మరో రెండు రోజుల్లో ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది. ఆర్టికల్ 370 రద్దును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు అయ్యాయి. వీటిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. జమ్మూ కశ్మీర్కు రాష్ట్ర హోదా కల్పించడానికి గడువును నిర్ణయించాలని కేంద్రాన్ని కోరింది. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాల్సిన అవసరాన్ని గుర్తుచేసింది. జమ్మూ కశ్మీర్‌కు కేంద్రపాలిత హోదా శాశ్వతం కాదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఇందుకు సంబంధించి పూర్తి సమాచారాన్ని ఆగస్టు 31న ధర్మాసనం ముందు ఉంచుతామని వెల్లడించింది. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్రహోదా పునరుద్ధరించడానికి ఏదైనా కాలపరిమితి ఉందా? అని భారత సర్వోన్నత న్యాయస్థానం అడిగిన ప్రశ్నకు కేంద్రం ఈవిధమైన సమాధానం ఇచ్చింది.

సుప్రీంకోర్టులో కేంద్రం ఏం చెప్పిందంటే.. 'కేంద్ర పాలిత ప్రాంతం అనేది శాశ్వతం కాదు. ఎల్లుండి (సెప్టెంబర్ 1 2023న) కేంద్రం ఒక ప్రకటన చేయనుంది.

## దొంగ ఓట్లను తొలగించండి

- కలెక్టర్‌కు వినతి పత్రం



తిరుపతి, ఆగస్టు 29, మనం న్యూస్: తిరుపతి నియోజక వర్గంలో చాలా వరకు దొంగ ఓట్లు వున్నాయని, వాటిని తక్షణమే తొలగించాలని జనసేన పార్టీ తరుపున నగర అధ్యక్షుడు రాజారెడ్డి మరియు హేమకుమార్, కొండా రాజమోహన్, మునస్వామి, రాజేష్ ఆచారి, లక్ష్మి, చందన, దుర్గాదేవి, గుట్టా నాగరాజు, హేమంత్, పురుషోత్తం, మనోజ్, షరీఫ్, ఆది, వంశీ, రమేష్, విశ్వ, బాషా తదితరులతో కలిసి కలెక్టర్ వెంకటరమణ రెడ్డి గారిని కలిసి మంగళవారం వినతపత్రం ఇవ్వడం జరిగింది..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించి, దొంగ ఓట్లు పై సమగ్ర విచారణ జరిపించి, తగిన చర్యలు చేపట్టి దొంగ ఓట్లను తొలగిస్తామని జనసేనకు హామీ ఇవ్వడం జరిగింది.

## కుప్పం మునిసిపాలిటీలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం



కుప్పం, ఆగస్టు 29, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటి లో మంగళవారం మెప్మా కార్యాలయంలో మున్సిపాలిటీ లో ఉన్న అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశంనిర్వహించిన మున్సిపల్ చైర్మన్ డా.సుధీర్, మరియు మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ సెప్టెంబర్ 1వ తేదీ శుక్రవారం నుండి మున్సిపాలిటీలో జరిగే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఇక్కడికి విచ్చేసిన అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎమ్మెల్సీ శ్రీ కె ఆర్ జె భరత్ హాజరయ్యారు, శ్రీ భరత్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి మన రాష్ట్రమంతా చేపడుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా 1వ తేదీ నుండి మన కుప్పం మున్సిపాలిటీలో జరుగుతుంది వివిధ శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు అందరూ కార్యక్రమానికి నిర్లక్ష్యం వహించకుండా ప్రతి డిపార్ట్మెంటు హాజరుకావాలని తెలిపారు.. డా. సుధీర్ మాట్లాడుతూ ఆయా సచివాలకు సంబంధించిన వాలంటీర్లు అందరూ హాజరుకావాలని నిర్లక్ష్యం వహిస్తే వారి మీద చర్యలు తీసుకోబడును. కార్యక్రమానికి మార్కెట్ కమిటీ ఛైర్మన్ విద్యాసాగర్ , మున్సిపల్ కౌన్సిలర్లు నాగరాజు మోహన్ రామ్ వార్డు ఇంచార్జ్ సిపి. మనోహర్, తదితరులు పాల్గొని సమావేశన్ని విజయవంతం చేశారు.

## టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులుగా మిలింద్ కేశవ్ నర్వేకర్, సౌరభ్ బోరా ప్రమాణ స్వీకారం



తిరుమల,ఆగస్ట్ 29, మనం న్యూస్: టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులుగా మిలింద్ కేశవ్ నర్వేకర్,సౌరభ్ బోరా మంగళవారం తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. శ్రీవారి ఆలయంలో స్వామివారి సన్నిధిలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం వీరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. స్వామివారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం శ్రీవారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని జేఈవో అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి డెప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి పాల్గొన్నారు. టీటీడీ డెప్యూటీ ఈవోలు లోకనాథం, గోవిందరాజన్, పేష్కార్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు చెవిరెడ్డి పెళ్ళి కానుక



తిరుపతి రూరల్, ఆగస్టు 29, మనం న్యూస్: తిరుపతి రూరల్ మండలానికి చెందిన నూతన వధూవరు లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అందించే పెళ్లి కానుకను అందుకున్నారు. ఈ కానుకను జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు ఉపేంద్ర రెడ్డి, తిరుపతి రూరల్ వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం సాయంత్రం అందజే శారు. చంద్రగిరి నియో జకవర్గ వ్యాప్తంగా వివాహ బంధంతో ఒక్కటయ్యే నూతన వధూవ రులను కుటుంబ సభ్యుల్లా భావించి తన సొంత నిధులతో పెళ్లి కానుకను అందించడం ఆనవాయితీగా వస్తోంది. మల్లంగుంట పంచాయతీ వినాయక నగర్ కాలనీ, మిల టరీ కాలనీకి చెందిన వదూవరులు జయంతి, రాజేష్ ఈ నెల 31 వ తేదీన శుభముహూ ర్తాన వివాహం జరగనుంది. ఈ సందర్భం గా పెళ్లి కానుకలో వధూ వరులకు పట్టు వస్త్రాలు, బంగారు తాళీ బొట్టు, వెండి మెట్టెలు, తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం, వడ, తిరుచానూరు అమ్మవారి ఆలయం నుంచి పసుపు కుంకుమ, వెండి బాసికాలు, పెళ్లి కుమార్తెకు గాజులు, ఎమ్మెల్యే పెళ్లి శుభాకాంక్షలు తెలియజేసే గ్రీటింగ్ కార్డ్ ను అందజేశారు. ఈ క్రమంలో నూతన వధూవరులు, వారి తల్లిదండ్రులు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు రామచంద్రయ్య, హేమాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ద్రావిడా యూనివర్సిటీలో తెలుగు భాష దినోత్సవ వేడుక కార్యక్రమం



కుప్పం, ఆగస్టు 29, మనం న్యూస్: ద్రావిడ విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధ్యక్షులు డా.వి.పళని ఆధ్వర్యంలో శ్రీ గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవ'' వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం వర్శిటీ భాషా భవనంలోని ఎమెనో భవనం సెమినారు హాలులో రెక్టార్ ఆచార్య టి.అనురాధ, రిజిస్ట్రార్ ఆచార్య ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి, రిటైర్డ్ ప్రొఫెసర్ పులికొండ సుబ్బాచారి తదితరులు గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రత్యేక అతిథిగా పాలొన్న రిజిస్ట్రార్ ఆచార్య ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... తెలుగు అంటేనే తల్లి గర్భంలో పిండ రూపంగా పడినప్పటి నుంచి ఈనాటి వరకు తెలుగు మాటలే వింటున్నామని అన్నారు. పాలలో ఉన్న స్వచ్ఛత, తేనెలో ఉన్న మాధుర్యం ఈ రెండిరటినీ కలగలపి ఒకచోట చేరిస్తే అది తెలుగు భాష పదజాలం అని అన్నారు. తెలుగులోనే మాట్లాడండి.. తెలుగులోనే మాట్లాడిద్దాం. తెలుగు భాషకు మనం వెలుగునిస్తూ ప్రపంచానికి చాటిచెబుతామని పిలుపునిచ్చారు. వేరే భాషలు నేర్చుకోవద్దని గానీ, ద్వేషాన్ని పెంచుకోవాలని ఎవరూ చెప్పరని.. అయితే తమ తమ మాతృభాషల్లో ప్రావీణ్యం సంపాదిస్తే ఇతర భాషలు నేర్చుకునేందుకు చాలా సులభంగా ఉంటుందన్నారు. ఈ మధ్యన వైస్-ఛాన్సలర్స్ మీటింగుకు తాను హాజరైనప్పుడు ఐఏఎస్ ఆఫీసర్లు, తదితర ఉన్నత శాఖ అధికారులందరూ ఆంగ్ల భాష వాడకుండా తెలుగులోనే సమావేశం నిర్వహించడం తనకు ఎంతో సంతోషం కలిగించిందన్నారు. గ్రాంథిక భాష, వ్యవహారిక భాషకు సంబంధించి తేడాలను ఉదాహరణలతో వివరించారు. గ్రాంథిక భాష అందరికీ సరిగ్గా అర్థమయ్యేది కాదని, అయితే గిడుగు వెంకట రామమూర్తి గ్రాంథిక భాషను వ్యవహారిక భాషలో బోధించేందుకు అక్షరబద్ధం చేయాలని ఆయన తన జీవితాంతం కృషి చేశారని. అందుకే ఆయన జయంతిని తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. ఆయన కృషి వలనే అన్ని రంగాల్లో వ్యవహారిక భాష అమల్లోకి వచ్చిందన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న రెక్టార్ ఆచార్య టి.అనురాధ మాట్లాడుతూ. దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీ కృష్ణదేవరాయులు వారు చెప్పినా. చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా.. గత మెంతో ఘనకీర్తి గలవోడా.. అని వేములపల్లి గీతం ఆలపించినా తెలుగువారి రోమాలు నిక్కపొడుచుకుంటాయని అన్నారు. దేశంలో 22 అధికారిక గుర్తింపు కలిగిన భాషల్లో తెలుగు ఒకటిగా వెలుగొందడం హర్షనీయమన్నారు. ప్రస్తుత సమాజంలో ఆంగ్ల మాధ్యమం అధికంగా వాడుతున్నామని. కనీసం ఇళ్ళల్లో మనం పిల్లలకు తెలుగును నేర్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. వక్తగా పాల్గొన్న రిటైర్డ్ ప్రొ ఫెసర్ ఆచార్య పులికొండ సుబ్బాచారి మాట్లాడుతూ... తెలుగు భాషా దినోత్సవాన్ని అచ్చ తెలుగులో తెలుగు నుడి పండుగ అని కూడా పిల వచ్చని పేర్కొన్నారు. ప్రస్తుత తరంలో ఇంగ్లీషు నేర్చుకుంటే తప్ప వేరే భాషలు అవసరం లేదని వ్యాపార సంస్థలు విద్యార్థులు, తల్లిదండ్రుల మనసుల్లో చాలా గట్టిగా ముద్ర వేశారన్నారు. చిన్న చిన్న పనులు చేసు కునే కార్మికులు సైతం ఎంతో కష్టపడి అధిక ఫీజులు కట్టి మరీ తమ పి ల్లలను ప్రైవేటు ఆంగ్ల మాధ్యమాల్లో చేర్పిస్తున్నారన్నారు. ప్రైవేటు సంస్థ లు, విద్యా సంస్థలు పాఠశాలలు, కళాశాలలు స్థాపించేందుకు కనీస ని య టమాలు పాటించకుండా విచ్చలవిడిగా ఏర్పాటు చేస్తూ వ్యాపారం చేస్తున్నారని అన్నారు. ఉన్నత పాఠశాల విద్య, ఇంటర్ స్థాయి విద్యలు పూర్తిగా ప్రైవేటు వారి చేతుల్లోకి వెళ్ళిపోతోందని అన్నారు. భారతదేశం లో మొట్టమొదట్లో హిందీ తరువాత తెలుగు భాషను అధికంగా మాట్లా డేవారు ఉండేవారు ఉండేవారని అన్నారు. 1971లో 8.16 శాతం మాట్లా డేవారు ఉండేవారని. 2011లో 6.86 శాతానికి పడిపోయిందని అన్నా రు. అయితే హిందీ మాట్లాడేవారి సంఖ్య 20 శాతం పెరగడానికి కార ణం వారు పరిపాలనా, బోధనా అంతా హిందీలోనే ఉండటం అని అ న్నారు. రష్యా, చైనా వంటి దేశాల్లో వారి భాషల్లోనే బోధనలు చేస్తారని.. మన దేశం వారు అక్కడ వారి భాషలు నేర్చుకుని ఎంబిబిఎస్, ఇంజ నీరింగ్ వంటి కోర్సులు పూర్తి చేస్తున్నారని.. అయితే ఇవే భారతదేశంలో మాత్రం తెలుగులో కోర్సులు చేయాలంటే నవ్వుతారని అన్నారు. గిడు గు వెంకట రామమూర్తి పంతులు తెలుగు సాహిత్యాన్ని సరళీకరించి తెలుగు తీయదనాన్ని సామాన్యుడికి చేరువ చేసేందుకు ఆయన ఎనలేని కృషి



చేశారన్నారు. ఆయన అందించిన విశిష్ట సేవలకు గుర్తుగా ఆయన జయంతిని మాతృభాషా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. 1863, ఆగష్టు 29న అప్పటి మద్రాసు ప్రావిన్సులోని పూర్వపు గంజాం జిల్లాకీ, ఇప్పటి శ్రీకాకుళం జిల్లాకు చెందిన పర్వతాల పేట గ్రాంలో జనించిన ఆయన ఆధునిక తెలుగు భాషా నిర్మాతల్లో ముఖ్యుడని అన్నారు. పదవీ విరమణ తరువాత కూడా 1911 నుంచి 1936 దాకా పర్లాకిమిడిలోనే ఉంటూ మొంత్తం ఆంధ్రదేశమంతా సంచరిస్తూ భాష, విద్య, శాసన పరిశోధన, చరిత్ర పరిశోధనలకు సంబంధించి ఎన్నో ఉద్యమాలు చేపట్టారన్నారు. 1936లో బ్రిటీష్ ప్రభుత్వం ఒరిస్సాకు ప్రత్యేక ప్రావిన్సును ఏర్పాటు చేస్తూ తెలుగు వాళ్ళు అధికంగా ఉన్న పర్లాకిమిడిని కూడా ఒరిస్సా రాష్ట్రంలో కలపడానికి నిర్ణయించారని. ఆ నిర్ణయం పట్ల అసమ్మతి ప్రకటిస్తూ గిడుగు రాజమండ్రి వచ్చేశారన్నారు. గిడుగు వెంకట రామమూర్తి పంతులు ఏ ఉద్దేశంతో పోరాటం చేశారో.. ఆ ఉద్దేశం మాత్రం నెరవేరడం లేదని... తెలుగు భాష కనుమరుగైపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క తెలుగువాడిపై ఉందన్నారు. ప్రస్తుత విద్యా విధానం చూస్తుంటే రాబోయే కాలంలో తెలుగు రాయడం, చదవడం కాకుండా కేవలం మాట్లాడే వారే మిగిలిపోయే ప్రమాదం ఉందన్నారు. అనంతరం ప్రత్యేక వక్తగా విచ్చేసిన ఆచార్య పులికొండ సుబ్బాచారిని వర్శిటీ తరపున ఘనంగా సత్కరించారు. అదేవిధంగా మధ్యాహ్నం తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు వకృత్వ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు విద్యార్థినీ విద్యార్థులుణ పి ఆర్ ఓ దుర్గ ప్రవీణ్ పాల్గొన్నారు.

# వెలుగు వ్యవస్థాపకురాలు పద్మజ వర్ధంతి

- యూనిఫారమ్స్ , చీరల వితరణ,అన్నదాన కార్యక్రమం

మదనపల్లి, ఆగష్టు 29, మనం న్యూస్: వెలుగు సంస్థలో నిర్వహించడం జరిగినది. మదనపల్లె మండలం, కోళ్ళ బైలు పంచాయితీ, అమ్మచెరువు మిట్టనందు వెలుగు సంస్థ యొక్క వ్యవస్థాపకురాలు, మదనపల్లె మదర్ థెరిస్సా స్వర్గీయ శ్రీమతి పద్మజ 19వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడినది. దివ్యాంగుల జీవితాల్లో వెలుగు నింపాలనీ వికలాంగులను కూడా సకలాంగులుగా సమాజంలో సమన్వయం చేయాలనే తపనతో వారి సంక్షేమం కొరకై 1997 లో వెలుగు సంస్థను స్థాపించిన స్వర్గీయ శ్రీమతి పి. పద్మజ యొక్క 19వ వర్ధంతి సందర్భంగా వెలుగు ప్రెసిడెంట్ శ్రీ ఎన్.వి.రమణ రావు, హెడ్ మాస్టర్ వాసుదేవ రెడ్డి మరియు రియల్ ఎస్టేట్ మస్తాన్ రెడ్డి, రియల్ ఎస్టేట్ దేవేంద్ర రెడ్డి విచ్చేయగా, స్వర్గీయ శ్రీమతి పద్మజ విగ్రహానికి పూలహారం వేసి పూజ కార్యక్రమం చేశారు. తరువాత ఉదయ్ మోహన్ రెడ్డి , శ్రీమతి భాగ్య లక్ష్మి, ఉదయ్ కుమార్ రెడ్డి , సుజాత పూజ కార్యక్రమం నిర్వహించారు. వెలుగు ప్రిన్సిపాల్ పి .లీనా కుమారి మాట్లాడుతూ స్వర్గీయ శ్రీమతి పద్మజ గారు 15 మందితో వెలుగును ప్రారంభించి, ప్రస్తుతం 190 మందికి ఆశ్రయం, విద్య కల్పిస్తున్నది. ఈరోజు 19 వ వర్ధంతి జరుపుకుంటు న్న మన అందరి హృదయాలలో చిరస్మరణీయంగా ఉంటారని తెలిపారు. వెలుగు సంస్థను ఉదయ్ మోహన్ రెడ్డి, భాగ్యలక్ష్మి మరియు వెలుగు ప్రిన్సిపాల్ పి.లీనా కుమారి ఆధ్వర్యంలో అంచెలంచెలుగా ఎదిగి ఎంతో మందికి ఆశ్రయం కల్పిస్తుందనీ, దీనికి అండదండలుగా ఉండి నడిపిసు



న్న ప్రతి ఒక్కరు అభినందనీయులనీ తెలిపారు.బెంగుళూరులోని మణిపాల్ హాస్పిటల్స్ నందు విధులు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీమతి అరవింద రెడ్డి మరియు డాక్టర్ సతీష్ కుమార్ రెడ్డి ప్రతి సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా స్వర్గీయ శ్రీమతి పద్మజ వర్ధంతి సందర్భంగా పిల్లలకు యూనిఫామ్లు, వెలుగు మదర్స్‌కు చీరలు పంపిణి కొర కు రూ 400 00/- విరాళాన్ని అందజేశారు. అనంతరం స్వర్గీయ పద్మజ వర్ధంతిని పు రస్కరించుకుని పిల్లలకు, వృద్ధులకు శ్రీ ఉదయ్ మోహన్ రె డ్డి బంధు మిత్రులందరు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు సూపరిం టెండెంట్ యం. ఉదయ్ కుమార్ రెడ్డి, వెలుగు సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి, వెలుగు ప్రెసిడెంట్ ఎన్.వి.రమణ రావు, వాసుదేవ రెడ్డి, వెలుగు కన్వీనర్ ఆర్. భాగ్యలక్ష్మి, వెలుగు ప్రిన్సిపాల్ పి. లీనా కు మా రి, వెలుగు సిబ్బంది, చిన్నారులు, వృద్దులు పాల్గొన్నారు.

# గడప గడపలో అపూర్వ స్వాగతం

- పూల వర్షం కురిపించిన నెత్తకుప్పం ప్రజలు
- సంక్షేమాన్ని వివరించి.. సమస్యలు తెలుసుకుని..
- గ్రామ దేవతలకు పూజలు చేసిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి



రామచంద్రపురం, ఆగస్టు 29, మనం న్యూస్: రామచంద్రాపురం మండలం నెత్తకుప్పం పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అపూర్వ స్వాగతం లభించింది. డప్పులు కొట్టి.. టపాకాయలు పేల్చి.. పూల వర్షం కురిపిస్తూ.. జేజేలు పలుకుతూ యువత గ్రామ శివార్ల నుంచి ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి తన అన్నయ్య చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి విజయం కలగాలని ప్రార్థించారు. ఆ తర్వాత గడప గడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వం నాలుగు ఏళ్లుగా అందించిన సంక్షేమం పథకాలను వివరిస్తూ స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. సంక్షేమ జాబితాను చేత బట్టుకుని ఇంటి ముందు నిలబడ్డ హరిషత్ రెడ్డికి హారతులతో స్వాగతం పలికి మహిళలు ఆత్మీయతను పంచుకున్నారు. కరోనా వంటి కష్టంలో నేనున్నానని భరోసా కల్పించిన చెవిరెడ్డి కుటుంబం పట్ల అక్కడి గ్రామస్తులు సానుకూలత వ్యక్తం చేస్తూ వచ్చే ఎన్నికలలో మోహిత్ రెడ్డి విజయానికి కష్టపడి పనిచేస్తామని మాట ఇచ్చారు. గడప గడపకు వెళ్లి జనంతో మమేకమైన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి దృష్టికి తెచ్చిన సమస్యలను అక్కడి అధికారులతో కలిసి చర్చించి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, జడ్పిటిసి ఢిల్లీ రాని భాను కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, మండల పరిశీలకులు గణపతి నాయుడు, వైస్ ఎంపీపీ లావణ్య చంద్రబాబు,పంచాయతీ కన్వీనర్ భేటే సాయిశశి కాంత్, స్థానిక నాయకులు మోహన్, రూపు సుందర్, మధు, పెరుమల్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, భాస్కర్ రాయులు, సింధుల్ కుమార్, ఆక గణపతి, వివిధ శాఖల అధికారులు,సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశభాషలందు తెలుగు లెస్స

- కరస్పాండెంట్ జనార్దన్ రెడ్డి
- తెలుగు భాషా దినోత్సవాన్ని సాంస్కృతిక కళలతో అలరించిన విద్యార్థులు

చిన్నగొట్టిగల్లు, ఆగస్టు 29, మనం న్యూస్: దేశ భాషలందు తెలుగు లెస్స అని భాకరాపేట శ్రీ సాయిరాం హై స్కూల్ కరస్పాండెంట్ జనార్దన్ రెడ్డి అన్నారు. మంగళవారం కరస్పాండెంట్ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి గిడుగు వెంకట రామ్మూర్తి జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతున్నది అన్నారు.గిడుగు రామ్మూర్తి తెలుగు భాష విశిష్టతను ప్రపంచ నలుమూలల చాటి చెప్పిన మహనీయుడని అన్నారు. తెలుగు భాష తియ్యదనం, తెలుగు జాతి గొప్పతనం, తెలుసుకున్న వాళ్లకే మూలధనం అంటూ తెలుగు బాష గొప్పతనాన్ని చాట్టించారు. పర భాష జ్ఞానాన్ని సంపాదించాలే గాని, సంభాషించడంలో మాతృభాషను మరో కూడదని ఆయన సూచించారు. మాతృభాష తల్లి వంటిద ని అలాంటి మాతృభాషను మరిచినట్లయితే తల్లిదండ్రులను కూడా మరిచిన వారమవుతామన్నారు. కవులు, కళాకారులు, రచయితలు, విద్యావంతులు తెలుగు భాష పై మక్కువ చూపెట్టడం వల్లనే మా తెలుగు తల్లికి మల్లెపువ్వు దండ అనే గొప్పగొప్ప గేయాలతో తెలుగు వెలుగులను ప్రపంచ నలు దిశల చాటించారన్నారు. ప్రభుత్వాలు మాతృభాషలో పాలనలను కొనసాగించేలా చర్యలు చేపట్టడం వల్ల తెలుగు భాషకు జీవం పోషిచినట్లు అవుతుందని ఆయన హితువు పలికారు . వ్యాకరణాలు, సంధులు, సమాసాలు, పద్యాలు వాటి భావాలు తెలుగు భాషకమ్మదనంలోనే దాగి ఉన్నాయని ఆయన అన్నారు. సర్పంచ్ సాకిరి భూపాల్ మాట్లాడుతూ విద్యారంగంలో ఉత్తమ సేవలు అందిస్తూ, ఎంతో మంది విద్యార్థులను విద్యావేత్తలుగా తీర్చి దిద్దిన ఘనత శ్రీ సాయిరాం హై స్కూల్ పాఠశాల యాజమాన్యానికే దక్కుతుందన్నారు. జీవ థియాలాజికల్ ఓపెన్ యూనివర్సిటీ మద్రాసు వారు ఆధ్వర్యంలో డాక్టరేట్ పొందిన కరస్పాండెంట్ జనార్దన్ రెడ్డి సేవలకు అరుదైన గౌరవమని ఆయనను అభినందించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కళలతో అలరించారు. ఈ కార్యక్రమంలో సుభాషిని అరుణ కవిత గౌసియా పూజిత, అమల పుష్పలత మహిత షాహార్ ఉమిసా, షాహిద్, గౌతమ్, మస్తాన్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## మహిళల కోసం పింక్ టాయిలెట్స్ ప్రారంభిస్తున్నాం

- కమిషనర్ హరిత




తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 29, మనం న్యూస్ : మహిళల కోసం ప్రత్యేకంగా ఆధునిక వసతులతో పింక్ టాయిలెట్స్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. తిరుపతి ఆర్టీసి బస్టాండ్ ప్రాంగణంలో ఎమ్.ఎస్. సుబ్బలక్ష్మి సర్కిల్లో సమీపంలో ఏర్పాటు చేస్తున్న పింక్ టాయిలెట్స్ పనులను కమిషనర్ హరిత మంగళవారం పరిశీలించారు. ఈ సంధర్భంగా కమిషనర్ హరిత మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా మహిళలు, చంటి బిడ్డ తల్లులకు, ముఖ్యంగా చంటి బిడ్డలను దృష్టిలో వుంచుకొని ఏర్పాటు చేస్తున్న పింక్ టాయిలెట్స్ ఉపయోగకరంగా వుండేలా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. తిరుపతి నగరానికి నిత్యం వస్తున్న వారిని దృష్టిలో వుంచుకొని, మొదటగా ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో నిర్మిస్తున్నామని, మరిన్ని రద్దీ ప్రాంతాలను గుర్తించి అక్కడ కూడా పింక్ టాయిలెట్స్ ఏర్పాటు చేసేందుకు పరిశీలిస్తామన్నారు. చిన్న పిల్లలకు పాలు పట్టించేందుకు సరైన వసతులు లేమిని గుర్తించడంతో, పింక్ టాయిలెట్స్ ను ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో ఇండియన్, యూరోపియన్ టాయిలెట్స్ వుంటాయని, బాత్ రూములు, వాష్ రూము, చిన్న బిడ్డలకు పాలు పట్టించేందుకు సోఫాను అమర్చినామని, డైపర్లు మార్చేందుకు మరో ప్రత్యేక రూమును కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అతి త్వరలో అన్ని పనులను పూర్తి చేసి పింక్ టాయిలెట్స్ అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. కమిషనర్ వెంట డిఈ విజయకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## పాల్ రవికుమార్ సేవలు మరువలేనివి



మదనపల్లె క్రైమ్, ఆగష్టు 29, మనం న్యూస్ : పదోన్నతి బదిలీపై వెళ్తున్న డాక్టర్ పాల్ రవికుమార్ సేవలు మరువలేనివంటూ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పద్మాంజలీదేవి, ఆర్ఎంవో ప్రసాద్ రాజులు పేర్కొన్నారు. ఆస్పత్రిలో ఈఎన్ టీ వైద్యుడిగా పనిచేస్తున్న పాల్ రవికుమార్‌కు అనంతపురండీసీహెచ్ఎస్ గా పదోన్నతి కల్పిస్తూ ఇటీవల వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. ఈనేపథ్యంలో మంగళవారం ఆస్పత్రిలో సన్మాన సభ ఏర్పాటుచేసి డాక్టర్ పాల్ రవికుమార్ ను సత్కరించారు. అలాగే ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి పెద్దసంఖ్యలో డాక్టర్లు, సిబ్బంది హాజరై పాల్ రవికుమార్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం

- లోకేష్ పాదయాత్ర చేస్తుంటే కళ్ళు నుంచి నీళ్లు ఆపుకోలేకపోయా
- తనకు ధైర్యం చెప్పిన తర్వాత తనలో మనోధైర్యం వచ్చింది
- ప్రస్తుతం పాదయాత్రలో లోకేశ్ రాటు దేలారు
- పేదలకు ఉచిత వైద్యమే ఎన్టీఆర్ ట్రస్ట్ లక్ష్యం
- ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి





కుప్పం, ఆగస్టు 29, మనం న్యూస్ : కుప్పం నియోజకవర్గ సంబంధించి ప్రతి పేదవాడికి ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఎన్టీఆర్ ట్రస్ట్ ముందుకెళ్తోందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. చిత్తూరు జిల్లా కుప్పం ప్యాలెస్ రోడ్డులో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ సంజీవని' మెడికల్ క్లినిక్, సంచార ఆరోగ్య రథాన్ని మంగళవారం ఆమె ప్రారంభించారు. తొలుత శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో భువనేశ్వరి పాల్గొన్నారు. పెద్ద బంగానత్తంలో మెగా వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఆ తర్వాత రోడ్డుమార్గంలో శాంతిపురం మండలం శివపురం వద్ద నిర్మాణంలో ఉన్న సొంతింటి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ పీఎస్ మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.లోకేశ్ గురించి మాట్లాడుతూ భువనేశ్వరి భావోద్వేగం : టీడీపీ యువనేత నారా లోకేశ్ యువగళం పాదయాత్రలో దూసుకుపోతున్నారు. లోకేశ్ పాదయాత్రకు ప్రజాదరణ ఎంతగానో లభిస్తోంది. ప్రభుత్వం నుంచి ఎన్ని అవాంతరాలు ఎదురైనప్పటికీ అన్నింటినీ అధిగమిస్తూ లోకేశ్ ప్రజల్లోకి వెళ్తున్నారు. ఈ క్రమంలో లోకేశ్ పాదయాత్రపై తల్లి భువనేశ్వరి తొలిసారి స్పందించారు. ఈ క్రమంలో భువనేశ్వరి తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. మంగళవారం కుప్పంలో పర్యటించిన భువనేశ్వరి మాట్లాడుతూ లోకేశ్ పాదయాత్ర నిర్వహించాలని భావించినప్పుడు ముందు ఆవేదనకు, ఆందోళనకు గురయ్యానని చెప్పుకొచ్చారు. తొలుత పాదయాత్ర చేస్తుంటే తన కళ్ళ నుంచి నీళ్లు ఆపుకోలేకపోయానని తెలిపారు. లోకేశ్ తనకు ధైర్యం చెప్పిన తర్వాత తనలో మనోధైర్యం వచ్చిందన్నారు. ప్రస్తుతం పాదయాత్రలో లోకేశ్ రాటు తేలిపోయారని ఆనందం వ్యక్తం చేశారు. ఇక ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రజల కోసం లోకేశ్ పాదయాత్ర పూర్తి చేసి తీరతారన్నారు. పాదయాత్రలోనే కాదు వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తమ కుటుంబంపై ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ రాష్ట్రం కోసం, ఈ ప్రజల కోసం తమ కుటుంబం ప్రాణాలు ఒడ్డి పోరాడుతోందన్నారు. ఈ పోరాటం ఇలాగే కొనసాగిస్తామని, వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా టీడీపీ అధికారంలోకి వస్తుందని నారా భువనేశ్వరి ధీమా వ్యక్తం చేశారు.అక్కకు కృతజ్ఞతలు : అలాగే స్వర్గీయ ఎన్టీఆర్ స్మారక నాణెం విడుదల అవడం పట్ల భువనేశ్వరి హర్షం వ్యక్తం చేశారు. తండ్రి ఎన్టీఆర్ పేరు మీద వంద రూపాయల నాణెం విడుదల విషయంలో అక్క పురందేశ్వరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. తన తండ్రి పేరుపై నాణెం విడుదల గర్వంగా ఉందన్నారు. ఇలాంటి అనేక కార్యక్రమాలు తన తండ్రి పేరు పైన కొనసాగాలని భువనేశ్వరి ఆకాంక్షించారు.

## కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్యాయత్నం



మదనపల్లి, ఆగష్టు 29, మనం న్యూస్ : కుటుంబ కలహాలతో ఓ మహిళ విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన మంగళవారం మొలకలచెరువు మండలంలో చోటుచేసుకుంది. బాధితురాలి కుటుంబీకుల కథనం మేరకు సోంపల్లి పంచాయతీ యేసువారి పల్లికు చెందిన నారాయణ మద్యం తాగి ఇంటికి రావడంతో భార్య రాధా 35 మందలించింది. దీంతో నారాయణ భార్యను దూషించడంతో మనస్థాపం చెంది ఇంట్లో ఉన్న పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబీకులు గమనించి ఆమెను మొలకలచెరువు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ప్రథమ చికిత్స అనంతరం మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు మెరుగైన వైద్య చికిత్సలు అందించి పరిస్థితి విషమంగా ఉందని వెంటనే రుయాకు వెళ్లాలని సూచించారు. కేసు దర్యాప్తులో ఉందని మొలకలచెరువు పోలీసులు తెలిపారు

## వేడుకగా బాలగంగమ్మ జాతర

- తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సారె సమర్పణ



తిరుపతి రూరల్, ఆగస్టు 29, మనం న్యూస్: తిరుపతి రూరల్ మండలం మంగళం – 2 పరిధిలో కొలువుదీరిన బాలగంగమ్మ జాతర సందర్భంగా తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సారె సమర్పించారు. మంగళవారం అమ్మవారి జాతర వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. సారె తో విచ్చేసిన మోహిత్ రెడ్డికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఊరేగింపుగా మోహిత్ రెడ్డి ఆలయం వద్దకు చేరుకున్నారు. ముందుగా ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఆనక అర్చకులకు సారెను అందజేశారు. సారెను అర్చకులు అమ్మవారికి ధరింపజేశారు. ప్రత్యేక పూజలు అనంతరం అర్చకులు మోహిత్ రెడ్డికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంగళం ప్రజలను వెన్నంటే ఉంటూ చల్లగా చూడాలని బాల గంగమ్మను మోహిత్ రెడ్డి ప్రార్థించారు. మోహిత్ రెడ్డి వెంట నాయకులు పార్టీ డివిజన్ అధ్యక్షులు నారాయణ రెడ్డి, సర్పంచ్ వరలక్ష్మి రాంబాబు, పంచాయతీ అధ్యక్షులు హరికృష్ణ, ఉప సర్పంచ్ లక్ష్మి గణేష్ తదితరులు ఉన్నారు.



## వెరిటాస్ స్కూల్లో వైభవంగా తెలుగు భాష దినోత్సవ వేడుకలు



తిరుపతి, అగస్ట్ 29, మనం న్యూస్: వ్యవహారిక భాషావేత్త గిడుగు వేంకటరామ మూర్తి జయంతి సందర్భంగా తిరుపతి సమీపంలోని రామాపురం నందు గల వెరిటాస్ సైనిక్ స్కూల్లో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ పాఠశాలలో విద్యార్థుల క్రమశిక్షణతో పాటు మన సంస్కృతి సాంప్రదాయాలను అలవరచటమే కాక భాష యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కలిగేలా ఈ వేడుకలను నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు పలురకాల సంప్రదాయ వస్త్ర ధారణలో మరియు తెలుగు భాషాభివృద్ధి కొరకు పాటుపడిన సాహిత్యవేత్తలు, కవుల వేషధారణలో ఈ కార్యక్రమానికి విచ్చేశారు. పలురకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థులందరినీ అలరించారు. తెలుగు భాష గొప్పతనాన్ని తెలియజేసే పాటలను నృత్య రూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఛైర్మన్ శేషారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని గురించి ఉపన్యసించారు. ఇందులో డైరెక్టర్ మేడమ్ సారికా, అన్అకాడమీ డైరెక్టర్ సందీప్, పాఠశాల డీన్ సి.జి.హెచ్.ఖాన్, ప్రధానోపాధ్యాయిని రూపారాణి గారు తెలుగు భాష విశేషాలను, మూలాలను విద్యార్థులకు వివరించారు.

## పంట వేసిన ప్రతి ఎకరా ఈ-పంటలో నమోదు కావాలి

- జిల్లా జాయింట్ కలెక్టర్



చిత్తూరు, ఆగస్టు 29, మనం న్యూస్ : పంట వేసిన ప్రతి ఎకరా ఈ- పంటలో నమోదు కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు పేర్కొన్నారు..మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ చిత్తూరు మండలం చింతలగుంట ఆర్ బి కె పరిధి లో పీఎం కిసాన్ ల్యాండ్ సీడింగ్ ప్రక్రియ ను పరిశీలించారు..ఈ మండల పరిధిలో దాదాపు 220 రికార్డుల ల్యాండ్ సీడింగ్ కాలేదని వ్యవసాయ అధికారి వివరించగా..ఈ ప్రక్రియ కు సంబంధించి పూర్తి వివరాలను రెండు రోజుల్లో గా రైతుల నుంచి సేకరించి ఈ ప్రక్రియను పూర్తి చేయాలని మరియుఎ వరైనా చనిపోయిన వారు లేక వేరే రాష్ట్రాలకు చెందిన వారు ఈ జాబితాలో ఉంటే వాటిని ఎంఏఓ లాగిన్ ఇన్ ఎలిజిబుల్ చేయాలని జేసీ ఆదేశించారు.ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ దేశంలోని రైతులకు ప్రయోజనం చేకూర్చాలనే ప్రధాన ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన అనే పథకాన్ని ప్రారంభించినదని తెలిపారు. మండల పరిధి లో జరుగుతున్న ఈ – పంట నమోదు ను పరిశీలించి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు ..ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళి కృష్ణ, తహసిల్దార్ మురళీ మోహన్ సంబంధింత అధికారులు పాల్గొన్నారు.



## పాలకమండలిలో అన్య మతస్తులకు నేర చరితులకు స్థానం కల్పించకండి

- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు డిమాండ్




చిత్తూరు, ఆగస్టు 29, మనం న్యూస్ : బిజెపి చేపట్టిన మన దేవాలయం-మన హక్కు కార్యక్రమంలో భాగంగా నేడు చిత్తూరులోని ఈశ్వరాలయం వద్ద భక్తుల నుండి సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రారంభించింది. ఆంధ్ర రాష్ట్రంలో కొన్ని సంవత్సరాలుగా హిందూ దేవాలయాలు దాడులకు గురి అవుతూ ఉంది. హనుమాన్ విగ్రహాల ధ్వంసం, అంతర్వేదిలో రథం కాలిపోవడం, విజయవాడ దుర్గమ్మ గుడిలో వెండి విగ్రహాలు మాయం మొదలైన మొదలైన సంఘటనలు సుమారు 128 హిందూ దేవాలయాల్లో జరిగితే నేటికీ ఈ ప్రభుత్వం, దోషులను గుర్తించలేదు, తగిన చర్యలు తీసుకొని లేదు.హిందూ దేవాలయాల పరిరక్షణకు ప్రత్యేకంగా ఎలాంటి చర్యలను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకోలేదు. హిందూ దేవాలయాలను ఏటీఎం గా పరిగణిస్తున్నారు. రాష్ట్రంలోని మెజారిటీ హిందువులు వారి దేవాలయాలకు వెళ్లి దేవుని దర్శనం చేసుకోవాలంటే టిక్కెట్లు కొనుక్కుని వెళ్లాల్సిన పరిస్థితి. మరి ఇలాంటి పరిస్థితి చర్చిల్లోనూ, మసీదుల్లోనూ మనకు కనబడదు. హిందూ దేవాలయాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వం తమ ఖజానాల్లో జమ చేసుకుని, చర్చిల్లోని పాస్టర్లకు మసీదుల్లోని ముల్లాలకు జీతాలు ఇస్తుంది. ఆదాయాన్నిచ్చే హిందూ దేవాలయ పూజారులకు ఈ ప్రభుత్వం జీతాలు ఎందుకు ఇవ్వట్లేదు?. ఇది పక్షపాతం కాదా?ఇది చాలదని అప్పుల పాలైన అసమర్ధ ప్రభుత్వం దేవాలయ భూములను కూడా అమ్ముకుని ప్రభుత్వ ఖజానాకు జమ చేసుకోవాలని చూస్తోంది. కొన్ని దశాబ్దాల కిందట కొన్ని కుటుంబాలు సంస్థలు ఉచితంగా దేవాలయాలను నిర్మించి వాటి నిర్వహణకు కొంత మడి మాన్యాలను ఇవ్వడం కూడా తెలిసిందే. మరి అలాంటి భూములను ఈ ప్రభుత్వం ఎలా అమ్ముతుంది?మొన్నటికి మొన్న తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులుగా నియమించ బడిన శరత్ చంద్రారెడ్డి కేతన్ దేశాయ్ లాంటివారు , నేరచరితులు కాదా?తెలిసి కూడా నియమించిన జగన్ ప్రభుత్వాన్ని ఏమనాలి? తిరుమల తిరుపతి దేవస్థానం ఆక్ట్ ప్రకారం అన్య మతస్తులు పాలకమండలిలో కానీ, ఆలయ ఉద్యోగస్తులుగా గాని ఉండరాదు. కానీ ఈ నిబంధనలకు భిన్నంగా విధులు, నియామకాలు జరుగుతూ ఉంటే హిందువులు చూస్తూ ఉండాలా? అందుకే భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా 30వ తారీకు వరకు, ప్రతి దేవాలయం వద్ద నిరసన తెలుపుతూ ప్రజల సంతకాల సేకరణ ద్వారా ఈ ప్రభుత్వాన్ని నిలదీస్తుంది. తిరుమల పాలక మండలి నుండి అవినీతి, నేర చరిత్ర కలిగిన వారిని తొలగించాలి అని బిజెపి డిమాండ్ చేస్తుంది.ఈ సంతకాల సేకరణ ఉద్యమంలో చిత్తూరు జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మానంద రెడ్డి, మీడియా ఇంచార్జ్ రామభద్ర, ఇతర బిజెపి శ్రేణులు సునీల్ కుమార్, పాండియన్, రవి నాయుడు, కళ్యాణి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా జాతీయ క్రీడ దినోత్సవం






కుప్పం, ఆగస్టు 29, మనం న్యూస్: కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ విభాగం డిపార్ట్మెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం కార్యక్రమం జరిగింది భారత హాకీ క్రీడా కారుడైన స్వర్గీయ ధ్యాన్ చంద్ గౌరవ సూచకంగా ఆయన పుట్టినరోజు రోజు ఆగస్టు 29 న నిర్వహించారు ఈ కార్యక్రమమానికి కళాశాల వైస్ ఛైర్మన్ సునీల్ రాజ్ ముఖ్య ఆతిదిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా దృడంగా ఆరోగ్యంగా ఉండటానికి క్రీడలు ఎంతగానో ఉపయోగ పడతాయని కనుక విద్యార్థులు విద్యతో పాటు తమకు నచ్చిన క్రీడలను విరామం సమయంలో ఆడాలని అన్నారువిద్యార్థులు ధ్యాన్ చంద్ గారిని స్ఫూర్తి గా తీసుకొని దేశానికి కీర్తిని తీసుకో రావాలనిఅన్నారు 1928 ఆమెస్టర్ డామ్,1932 లాస్ ఏంజెలె స్,1936 బెర్లిన్ ఒలింపిక్ గేమ్ లో భారత్ కు బంగారు పతకాలు అందించిన ఘనత ధ్యాన్ చంద్ అని ధ్యాన్ చంద్ నేతృత్వంలో భారత పురుషుల జట్టు మూడు సార్లు ఒలింపిక్ పతకాలు గెలిచిందని గుర్తు చేసినారుచారిత్రక విజయాలు అందించడంతో పాటు భారత దేశం పేరు క్రీడా రంగంలో మార్మోగి పోవడంతో ధ్యాన్ చంద్ కీలకపాత్ర పోషించారని తెలిపారుఅనంతరం ధ్యాన్ చంద్ చిత్ర పటానికి పులా మాలలు వేసి నమస్కారాలు చేసినారు ఈ కార్యక్రమంలో సి ఈ ఓ సాగర్ రాజు, కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ భాస్కరన్, ఫిజికల్ డైరెక్టర్ సతీష్, ఎన్ ఎస్ ఎస్ పోగ్రాం ఆఫీసర్ మాధవన్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి, కుప్పం కాలేజీ నర్సింగ్ ప్రిన్సిపాల్ విమల జోసఫ్, మరియు పి ఆర్ ఓ ప్రవీణ్ మరియు అధ్యా పకులు, విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.

## తొలి భాషా విజ్ఞాని గిడుగు రామమూర్తి పంతులు

- జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్
- ఘనంగా గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి వేడుకలు



చిత్తూరు, ఆగస్టు 29, మనం న్యూస్ : తెలుగు భాష గురించి ఆధునిక పద్ధతిలో ఆలోచించిన తొలి భాషా విజ్ఞాని గిడుగు రామమూర్తి పంతులని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు.మంగళవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ నందు డి ఆర్ ఓ యన్.రాజశేఖర్ తో కలసి గిడుగు రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా గిడుగు రామమూర్తి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు భాష గురించి ఆధునిక పద్ధతిలో ఆలోచించిన తొలి భాషా విజ్ఞాని గిడుగు రామ్మూర్తిని, గిడుగు రామ్మూర్తి పంతులు గారి జన్మదినమైన ఆగస్టు 29 ని తెలుగు భాషా దినోత్సవంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిగణించిందని తెలిపారు. గిడుగు గారు తెలుగు వ్యవహారిక భాషకు పితామహుడుగా పరిగణించబడతారని తెలిపారు. గిడుగు రామ్మూర్తి గారికి అభినవ వాగమశాసనుడుని బిరుదు కలదన్నారు. గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకువచ్చి, నిత్య వ్యవహారంలోని భాషలో ఉన్న అందాన్ని వీలునూ తెలియజేప్పిన మహనీయుడు గిడుగు రామ్మూర్తిని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లోనే వ్యవహారిక భాషద్యమానికి మూలపురుషుడు గిడుగు రామ్మూర్తి అన్నారు. బహు బాషా శాస్త్రవేత్త చరిత్రాకారుడు సంఘ సంస్కర్త హేతువాది గిడుగు రామ్మూర్తిని అన్నారు. శిష్టజన వ్యవహారిక భాషను గ్రంథ రచనకు స్వీకరింపజేయడానికి చిత్త శుద్ధితో కృషిచేసిన అచ్చ తెలుగు చిచ్చరపిడుగు గిడుగు రామ్మూర్తి ని తెలిపారు. గిడుగు రామ మూర్తి గారి ఉద్యమం వల్ల ఏ కొద్దిమందికో పరిమితమైన చదువు వ్యవహారిక భాష లో సాగి, అందరికీ అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ఈ వాడుకు భాష వాదాన్ని చేపట్టినందుకు గిడుగు వారు పండితులతో యుద్ధం చేయవలసి వచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ పిడి పద్మనాభం, కలెక్టరేట్ ఏ ఓ .కులశేఖర్, జిల్లా కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ ఉన్నత పాఠశాలకు స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డు

మదనపల్లి, ఆగష్టు 29, మనం న్యూస్: జడ్పీ ఉన్నత పాఠశాల కు స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డు లభించింది.ఏటా ఆగస్టు 29 న ధ్యాన్ చంద్ జన్మ దినోత్సవం సందర్భంగా క్రీడల్లో ప్రతిభ ను కనబరిచే పాఠశాలకు క్రీడా ప్రతిభా అవార్డు తో సత్కరిస్తారు.ఈ విద్యా సంవత్సరం అన్నమయ్య జిల్లా స్థాయి లో స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం జిల్లా కేంద్రం రాయచోటి లో జరిగిన కార్యక్రమంలో డిఇఓ శ్రీరాం పురుషోత్తం చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సుబ్బారెడ్డి అవార్డు కింద జ్ఞాపిక ప్రశంసా పత్రం అందుకున్నారు. కాగా జడ్పీ ఉన్నత పాఠశాల కు క్రీడా ప్రతిభా అవార్డు రావడం పట్ల ఆ పాఠశాల బోధనా బోధనేతర సిబ్బంది వ్యాయామోపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి వసంత జడ్పీ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుల హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్ దేవకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ ఉర్దూ పద్యంపై పరిశోధన..!!

- అంగళ్లు వాసి షబ్బీర్ బాషాకు డాక్టరేట్



కురబలకోట, ఆగష్టు 29, మనం న్యూస్: రాయలసీమలో ఉర్దూ పద్యం పై పరిశోధనకు గాను అన్నమయ్యజిల్లా కురబలకోట మండలం అంగళ్లుకు చెందిన ఎ. షబ్బీర్ బాషాకు ఎస్వీ యూనివర్సిటీ ఉర్దూ విభాగం డాక్టరేట్ ప్రదానం చేసింది. ఇతను ఉర్దూ విభాగాధిపతి డాక్టర్ మహమ్మద్ నిస్సార్ అహ్మద్ పర్యవేక్షణలో రాయలసీమలో 1960 తర్వాత ఉర్దూ పద్యం అనే అంశంపై పరిశోధన గావించారు. 43 మంది కవులు రాసిన పద్యాల గురించి వివరించారు. కవిత్వం, విశిష్టత, ఔచిత్యం, ఔన్నత్యం గురించి విశదీకరించారు. ఇందుకు ఇతనికి పీహెచ్ డీ లభించింది. సాధారణ కుటుంబానికి చెందిన షబ్బీర్ బాషా చిన్నప్పటి నుండి చదువుల్లో రాణిస్తున్నారు. ఎస్వీ యూనివర్సిటీలో ఎంఏ ఉర్దూ కోర్సు అభ్యసించారు. బంగారు పతకాన్ని సాధించారు. ఇతని తల్లి ఇందిరాపురంకు చెందిన మస్తాన్ బీ డ్వాక్రా లీడర్గా ఉంటున్నారు. బిడ్డను కష్టపడి తన రెక్కల కష్టంతో చదివించింది. నేను చదివిన ప్రతి పేజీలో తల్లిపడ్డ కష్టం వేదన కన్పించిందని షబ్బీర్ బాషా తెలిపారు. దీంతో పట్టుదలతో చదివి రాణించానన్నారు. ప్రస్తుతం ఇతను ప్రయోజకుడై గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో అతిథి ఆచార్యులుగా ఉర్దూ బోదకులుగా ఉన్నారు. ఇతనికి డాక్టరేట్ రావడం పట్లకుటుంబీకులు, బంధు మిత్రులు, గ్రామస్థులు, స్థానికులు హర్షం వ్యర్థం చేస్తున్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో ఓటర్ నమోదు

- కార్యక్రమం రాజకీయ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం



బంగారుపాలెం, ఆగస్టు 29, మనం న్యూస్: బంగారుపాలెం మండలంలోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణములో మంగళవారం డిటి. అనిల్ పలువురు కుమార్. పలు రాజకీయ నాయకుల ఆధ్వర్యంలో ఓటరు నమోదు తదితర అంశాలపై సమీక సమావేశం నిర్వహించినట్లు డిటి. ఇబ్రహీం. ఆర్ ఐ.దీపక్ రెడ్డి తెలిపారు. మండలంలోని సమీక్ష సమావేశంలో వారి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అధికార దృష్టికి తెచ్చి ఓట్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. వైఎస్ఆర్ పార్టీ తరపున జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి. జనసేన పార్టీ యువ నాయకుడు బాల.తెలుగుదేశం పార్టీ యూత్ అధ్యక్షులు రమేష. గిరిబాబు. పలువురు అధికారులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లి పోలీసులను హడలెత్తించిన నాగుపాము



ములకలచెరువు, ఆగస్ట్ 29, మనం న్యూస్: ప్రజాసాక్షీ సహజంగా ఎవరైనా సరే పోలీసులంటే ఒకింత భయపడడం సహజం. అయితే పోలీసులనే ముచ్చెమటలు పట్టించిన సంఘటన మంగళవారం తంబళ్లపల్లె పోలీస్ స్టేషన్లో వెలుగు చూసింది. మంగళవారం మధ్యాహ్నం తంబళ్లపల్లి పోలీస్ స్టేషన్లో పోలీసులు తమ విధుల్లో నిమగ్నమై ఉండగా ఆవరణం నుండి ఓ నాగుపాము ప్రధాన రహదారి నుండి సరాసరి స్టేషన్లోకి వెళ్లిపోయింది. ఆరు బయట గమనించిన పోలీసులు వెంటనే స్టేషన్లో వెతక సాగారు, సుమారు రెండు గంటలపాటు ఆ నాగుపాము పోలీస్ స్టేషన్ లోని అన్ని గదులలో తిరుగుతూ ముప్పు తిప్పలు పెట్టింది. విధి లేని పరిస్థితిలో పోలీసులు ఓ పాములు పట్టే వ్యక్తిని రమ్మని ఆ నాగుపాము ను పట్టి చంపించారు. పాము చనిపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. పోలీస్ స్టేషన్కు ప్రహరీ గోడ లేకపోవడంతో తరచూ పరిసర ప్రాంతాల నుండి పాములు తిరగడం పరిపాటిగా మారింది. నిత్యం పదుల సంఖ్యలో కేసుల విషయమై జనాలు వచ్చి పోతుంటారు. ఇప్పటికైనా జిల్లా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి పోలీస్ స్టేషన్ కు ప్రహరీ గోడ నిర్మాణానికి సహకరించాల్సి ఉంది.

## శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో ఘనంగా మాతృభాషా, క్రీడా దినోత్సవ సంబరాలు



వి.కోట, ఆగష్టు 29, మనం న్యూస్ : స్థానిక శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో మాతృభాషా దినోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. వ్యవహారిక భాషా ఉద్యమవేత్త గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు తెలుగు భాషకు చేసిన కృషి గురించి ప్రిన్సిపల్ విద్యార్థులకు వివరించారు. ఆయన జయంతి సందర్భంగా ఏటా తెలుగు రాష్ట్రాల్లో మాతృభాషా దినోత్సవం జరుపుకుంటారని తెలిపారు. అదేవిధంగా ప్రపంచంలోనే అత్యుత్తమ హాకీ క్రీడాకారుడిగా ఖ్యాతిగాంచిన మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని కూడా ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా తెలుగుదనం ఉట్టిపడే విధంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏజీ ఎమ్ సురేశ్ , ఆర్.ఐ చక్రధర్, ప్రిన్సిపల్ అరుణా రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న బొజ్జల సుధీర్ రెడ్డి



రేణిగుంట, ఆగస్ట్ 29, మనం న్యూస్: కడప చెన్నై జాతీయ రహదారి కరకంబాడి మార్గ సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురిఅయిన వ్యక్తులను ఆ సమయంలో అటుగా వెళుతున్న శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దగ్గరుండి గాయాలైన వ్యక్తులను వారికి ధైర్యం చెప్పి అంబులెన్సు ఏర్పాటు చేసి హాస్పిటల్కి పంపించిన తరుణం మానవత్వం చాటుకున్న బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారు కృతజ్ఞతలు తెలియజేశారు

## ఆధునిక తెలుగుభాషా వేత్తలలో అగ్రగణ్యుడు గిడుగు రామమూర్తి

- తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ సీఎం వైయస్ జగన్ ట్వీట్



అమరావతి, ఆగస్టు 29 (మనం న్యూస్): ఆధునిక తెలుగుభాషా వేత్తలలో అగ్రగణ్యుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు అని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి గుర్తుచేసుకున్నారు. గిడుగు రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా అందరికీ సీఎం వైయస్ జగన్ తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. ఋుఋుఆధునిక తెలుగుభాషా వేత్తలలో అగ్రగణ్యుడు గిడుగు వెంకట రామమూర్తి గారు. తన ఉద్యమం ద్వారా తెలుగుభాషను సామాన్యుల దగ్గరకు చేర్చి, వ్యవహారిక భాషను మాధ్యమంగా తీర్చిదిద్దిన గొప్ప వ్యక్తి. భాషా నైపుణ్యాలను వృద్ధిచేయడం ద్వారా అక్షరాస్యత పెంపు, తద్వారా మానవాభివృద్ధికి విశేషంగా కృషిచేశారు. గిడుగువారి జన్మదినాన్ని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవం జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ సీఎం ట్వీట్ చేశారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టండి

- డిప్యూటీ సిఎం అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రజలతో మమేకం కావాలన్నదే ముఖ్యమంత్రి ముఖ్య ఉద్దేశ్యం
- జిల్లా ఇంచార్జ్ మంత్రి జిల్లా అధికారులందరూ అభివృద్ధి కార్యక్రమాల వేగ వంతానికి ప్రత్యేక దృష్టి పెట్టి పని చేయండి : జిల్లా కలెక్టర్





చిత్తూరు, ఆగస్టు 29,మనం న్యూస్ : రెవెన్యూ సమస్యల పరిష్కారం పై దృష్టి పెట్టాలని డిప్యూటీ సి ఎం కె. నారాయణ స్వామి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశపు మందిరం నందు జిల్లా ఇన్చార్జి మంత్రి మ రియు రాష్ట్ర శిశు సంక్షేమ మ రియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి ఉషశ్రీ చరణ్ అ ధ్యక్షతన జిడి నెల్లూరు మరియు పూతల పట్టు నియో జక వర్గాల సమీక్ష ఉప ముఖ్య మంత్రి, చిత్తూరు యం.పి. ఎన్. రెడ్డప్ప, జ డ్పీ చై ర్మన్ గో వింద ప్ప శ్రీనివా సులు, జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహ న్, పూతల పట్టు శాసన సభ్యులు ఎం.ఎస్. బా బు, జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, డి ఎఫ్ ఓ చైతన్య కుమార్ రెడ్డి తో కలసి నిర్వహిం చారు. ఈ సంద ర్భంగాడిప్యూటీ సీఎం మాటాడుతూ స్పందన జగనన్నకు చె బు దాంలో భాగంగా ఎక్కువగా రె విన్యూ సమస్యలు రావడం జ రు గుతున్నదని, ఈ సమస్యల పరిష్కారానికి అధికారులు క్షేత్రస్థాయిలో ప ర్యటించి రెవెన్యూ సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచే యాలని తెలిపారు. దీనితోపాటు ఎస్సీ, ఎస్టీ హ్యాబిటేషన్లలో స్మశాన వాటికల ఏర్పాటుపై చర్యలు



చేపట్టాలని తెలిపారు. జగనన్న లేఔట్లలో మౌ లిక వసతుల కల్పనపై అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశం లో ఇన్చార్జి మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథ కాలతో ప్రజల్లో మమేకమై కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మో హన్ రెడ్డి ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేర కు నియోజక వర్గాల వారీగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై స్థానిక ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించాలన్న ఆదేశాల మేరకు జి ల్లాలో ఇప్పటివరకు ఆరు నియోజకవర్గాల్లో సమీక్ష సమావేశం నిర్వహిం చడం జరిగిందని తెలిపారు.. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా ప్రజాప్రతినిధులు గ్రామాల్లోకి వెళ్లి గ్రామాల్లో ప్రజలకు ఎలాం టి అభి వృద్ధి కార్యక్రమాలు అవసరం ఉన్నది తెలుసుకొని ప్రతి సచి వా లయం పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుటకు రూ. 20 లక్ష లు ని ధులు కూడా మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ము ఖ్య మంత్రి ఒక అడుగు ముందుకు వేసి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా మిగిలి వున్న గ్రీవెన్స్ అన్నియు పరిష్కారం చేయడం జరిగిం ద ని తెలి పారు. నేడు పూతలపట్టు, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గాల అ భివృ ద్ధిపై ఉప ముఖ్య మంత్రి, యం పి.జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. పూతలపట్టు నియోజకవర్గం నకు సంబంధించి స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గంలో పి ఆర్,ఆర్ బి రోడ్ల అ భివృద్ధి, అటవీ సమస్యలు ఈ సమావేశం దృష్టికి తీసుకురావడం జరిగిం దని, డిప్యూటీ సీఎం గారు లిఫ్ట్ ఇరిగేషన్, అటవీ భూములు, లబ్ధిదా రులకు అందించే భూములు సమస్యల గురించి చర్చించడం జరిగిందని తెలిపారు. ఇవన్నీ కూడా జిల్లా కలెక్టర్ నోట్ చేసుకోవడం జరిగిందని వీ టికి సంబంధించి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి ప్రతి నియోజక వర్గం అభివృద్ధి చెందేలా కృషి చేస్తామని తెలిపారు. పూతలపట్టు శాసన సభ్యులు మాట్లాడుతూ ఈ నియోజకవర్గ పరిధిలో కోదలమడుగు, టేకు మంద, మొగిలి,కీర మంద,పాలేరు గ్రామాలలో సోలార్ ఫినిషింగ్ నిర్మిం చాలని,పిఆర్ మరియు ఆర్ అండ్ బి రోడ్డు పనులను పూర్తి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా జీడీ నెల్లూరు నియోజకవర్గ ప్రగతిని కలెక్టర్ మంత్రులకు వివరిస్తూ. ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణాలలో భాగంగా. జీడీ నెల్లూరు నియోజకవర్గానికి సంబంధించి రూ.31.8 కోట్ల తో 88 గ్రామ సచివాలయాలు మంజూరు కాగా రూ.22.71 కోట్లతో 47 భవన నిర్మాణాలు, రూ.18.52 కోట్లతో 85 రైతు భరోసా కేంద్రాలు మంజూరు కాగా రూ.12.25 కోట్లతో 49 ఆర్ బి కె భవనాలు, రూ.9.82 కో ట్లతో 56 వై. యస్. ఆర్ హెల్త్ క్లినిక్ లు మంజూరు కాగా రూ.5.95 కో ట్లతో 12 భవన నిర్మాణాలు పూర్తి అయినవని, మిగిలిన నిర్మాణాలు పు రోగతిలో ఉన్నవని తెలిపారు. ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ క్రింద సిసి రోడ్ల నిర్మాణాలకు సంబంధించి రూ.118.32 కోట్లతో 2528 పనులు మంజూరు కాగా రూ.34.47 కోట్లతో 718 పనులు పూర్తి కాబడినవని తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గుర్తించిన 202పనులకు రూ.7.60 కోట్ల అంచనాలతో నిధులు విడుదల కావడం జరిగిందని, ఇందులో రూ.2.13 కోట్ల తో 82 పనులు పూర్తి చేయడం.

## హాకింగ్స్ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం కార్యక్రమం





కుప్పం, ఆగస్టు 29, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటీ కి సంబంధించి స్థానిక హాకింగ్స్ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవాలనుగిడుగు రామూర్తి పంతులు ధ్యాన్ చంద్ జయంతులను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులందరూ సాంప్రదాయ దుస్తులతో విచ్చేసి తెలుగు భాష పై అభిమానాన్ని చాటారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు శ్రీ హఫీజ్ గారు మాట్లాడుతూ గ్రాంధిక భాషలోని క్లిష్టతను తొలగించి వ్యవహారిక భాషను పుస్తకాల్లో ప్రచురించేలా ఉద్యమించిన గిడుగు రామ్మూర్తి పంతులు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. భాషలపై పట్టు సాధిస్తే భవిత బంగారు అవుతుందని ఆయన అన్నారు. మానసిక వికాసానికి భాషలు అవసరమని, శారీరక వికాసానికి క్రీడలు అంతే అవసరమని ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు. తెలుగు భాషలోని సాహిత్య ప్రక్రియలను విద్యార్థులు రకరకాల ప్రదర్శనల ద్వారా ప్రదర్శించడం ఆకట్టుకున్నాయన్నారు. తమ విద్యార్థుల కళా నైపుణ్యాలను పాఠశాల దర్శకులు శ్రీ షబ్బీర్, రఫీక్ కొనియాడారు.

తెలుగు భాషలోనే గొప్పతనాన్ని తెలిపేలా విద్యార్థులు పద్యా లు, గేయాలు, కవితలు, నాటికలు, కోలాటాలు, ప్రసంగాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అదేవిధంగా విద్యార్థులకు కొన్ని రకాల క్రీడలు నిర్వ హించి విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అం టోని రాజ్, వైస్ ప్రిన్సిపల్ అరుణా సింగ్ చౌహాన్, తెలుగు ఉపాధ్యాయు లు శబరినాథ్, గణేష్, నేత్రావతి, రుక్మిణి, ద్రాక్షాయణి, గాయత్రిలతో పా టు తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగు భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తికి ఘన నివాళి



శాంతిపురం, ఆగస్టు 29, మనం న్యూస్: దేశభాషలందు తెలుగు లెస్స ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ అనిపిలుచుకునే మన అతి మధురమైన తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ నంజుండ రావు అన్నారు. తెలుగు భాషా దినోత్సవాన్ని గిడుగు రామ్మూర్తి 160 వ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయన కృషి ఫలితంగానే తెలుగు పాఠ్యాంశాలలో, పత్రికలలో, ప్రసార, మాధ్యమాలలో సరళమైన భాషను ఉపయోగించగలుగుతున్నామన్నారు. అంతకుమునుపు గ్రాంధిక భాష రాజ్యమేలేదని కానీ గిడుగు రామ్మూర్తి మరియు గురజాడ, వీరేశలింగం పంతులు, వంటి మేధావుల సహకారంతో తెలుగు భాషను మాండలిక భాషలోకి తీసుకురావడం జరిగింది అన్నారు.

అలాంటి తెలుగు నేడు దయనీయ స్థితికి చేరుకోవడం విచారించదగ్గ విషయమని ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి దాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అంతకు ముందు మండల పరిషత్ సిబ్బందితో కలిసి ఆయన సచివాలయ ఆవర ణలోని తెలుగు తల్లి విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. తెలుగు భాష పితామహుడు గిడుగు రామ్మూర్తి చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యాలయంలో మండల రెవెన్యూ మండల పరి షత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జాయింట్ కలెక్టర్, ఎమ్మెల్సీలను కలిసిన వక్ఫ్ బోర్డ్ చైర్మన్



కురబలకోట, ఆగస్టు 29, మనం న్యూస్ : అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ పర్మన్ ఖాన్, ఎమ్మెల్సీ జకీయా ఖానాంలను అన్నమయ్య జిల్లా వర్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్. ఏ కరీముల్లా మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని శాలువతో సన్మానించారు. వక్ఫ్ బోర్డ్ అభివృద్ధికి సహకరించాలని వారిని కోరారు.

## సీనియర్ రెసిడెంట్ డాక్టర్ పోస్టులు భర్తీ

- ఎస్.వి వైద్య కళాశాల

తిరుపతి, ఆగస్టు 29, మనం న్యూస్ : మంగళవారము 29-08-2023 ఎస్వి.మెడికల్ కాలేజీ లో సీనియర్ రెసిడెంట్, ఎస్.ఎన్.సి.యు.యూ నిట్, చిన్నపిల్లల విభాగము వైద్యులు ఖాళీలు భర్తీ చేయడం కొరకు వాక్ఇన్ ఇంటర్వ్యూలను డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ విజయవాడ వారి ఆదేశాల మేరకు, అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్ నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్వివైద్య కళాశాల నందు సీనియర్ రెసిడెంట్ నియామకానికి తేదీ: 01-09- 2023వ తేదీన ఉదయం 10 గంటలు నుండి సాయంత్రం 05గంటల వరకు అభ్యర్థులకు ఎస్వి వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంనందు వాక్ ఇన్ ఇంటర్వ్యూలు జరుపబడును.ఈ దిగువ పేర్కొన్న పోస్టులను భర్తీ చేసేందుకు వాక్ఇన్ ఇంటర్వ్యూ కోసం ఆహ్వానించడం జరుగు తోందన్నారు. పోస్టులు ఖాళీలు వివరాలు :1) పీడియాట్రిక్స్ (చిన్నపిల్లల విభాగము నందు) 04 ఖాళీలు. సీనియర్ రెసిడెన్సి, నేషనల్ హెల్త్ మిషన్ క్రింద, ఎస్.ఎన్.సి.యు.లో 04 పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు.

### శ్రీ కల్యాణ వెంకన్న ఆలయంలో

## పూర్ణాహుతితో ముగిసిన పవిత్రోత్సవాలు



తిరుపతి రూరల్, ఆగస్టు 29, మనం న్యూస్: తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన పవిత్రోత్సవాలు మంగళవారం ఘనంగా ముగిశాయి. చివరిరోజు కార్యక్రమాల్లో భాగంగా ఉదయం స్వామి వారిని సుప్రభాతంతో మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవర్లను కల్యాణ మండపంలోకి వేంచేపు చేశారు.ఆ తర్వాత వైఖానస ఆగమ శాస్త్రం ప్రకారం స్నపన తిరుమంజనంను వేడుకగా నిర్వహించారు.ఇందులో స్వామి,అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేశారు. సాయంత్రం 5.00 నుండి 6.00 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి వారు తిరుచ్చిపై ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. చివరగా రాత్రి 7.00 నుండి 8.30 గంటల వరకు యాగ శాలలో ఆలయ అర్చకులు నిర్వహించిన పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు ముగిశాయి.

## శివుడిని దర్శించుకున్న మంత్రి మేరుగ నాగార్జున



శ్రీకాళహస్తి, ఆగస్టు 29, మనం న్యూస్: సోషల్ వెల్ఫేర్ శాఖ మంత్రి ఎం. నాగార్జున మంగళవారం శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. ముందుగా అయన ఆలయంలో రాహు కేతు సర్ప దోష నివారణ పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం శ్రీ జ్ఞాన ప్రసన్న నాంబిక సమేత శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికి తీర్థప్రసాదలను అందజేశారు. బియ్యపు పవిత్ర రెడ్డి ఆయనకు జ్ఞాపికను బహుకరించారు.

## నిందితుడికి 6 నెలలు జైలు శిక్ష

సోమల, ఆగష్టు 29, మనం న్యూస్ : సోమల పోలీస్ స్టేషన్ నందు ద్విచక్ర వాహనాల చోరీపై నమోదైన 5 కేసుల్లో ముద్దాయి సంతోష్ (19) పై నేరం రుజువు కవడంతో పుంగనూరు అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ సిందు 6 నెలలు జైలు శిక్ష విధించినారు. ఈ కేసు ను ఏపీపీ రామకృష్ణ వాదించారు. అప్పటి సదుం ఎస్ఐ మారుతి కేసు నమోదు చేసి, వాహానాలను స్వాధీనం చేసుకున్నారు. సోమల ఎస్సై వెంకట నరసింహులు సాక్షుల్ని కోర్టుకు హాజరుపరిచారు.

# రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 29. మనం న్యూస్: రాష్ట్రాన్ని కాపాడండి దేశాన్ని రక్షించండి. నినాదంతో 26 జిల్లాల్లో పర్యటించి ప్రచారం నిర్వహిస్తూ రాష్ట్ర సమితి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే రామకష్ణ నాయకత్వంలో రానున్న బస్సు యాత్ర. సందర్భంగా సెప్టెంబర్ 1వ తేదీన పట్టణంలోని టౌన్ హాలు నందు సాగు త్రాగు నీటి ప్రాజెక్టుల సాధన కై రాష్ట్ర సదస్సు జరుగుతుందని జిల్లాలోని రైతులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు పిలుపునిచ్చారు. పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో రాష్ట్ర సదస్సు కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు. సిపిఐజిల్లా సహాయ కార్యదర్శిఎస్.బాబా ఫక్రుద్దీన్. సిపిఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్. ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి నాగరాముడు. ఏఐఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. ధనంజయుడు. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి జి. సోమన్న. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు. ఏఐటీయూసీ కార్యదర్శి .డి శ్రీనివాసులు. చేతివత్తుదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు సుబ్బయ్య. మదిలేటి .ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్. తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. కే రామాంజనేయులు మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికార పాలనలో ఉన్న రాష్ట్రాలలో ఓట్ల కోసం




తమ సీట్ల కోసం అన్యోన్యంగా ప్రజల మధ్య మత కలహాలు సష్టిస్తూ ఎవరైనా ఎదిరిస్తే వారిపై ఈడీ దాడులు. బుల్డోజర్లతో వారి ఇళ్లను కూల్చివేస్తూ విచారణ లేకుండా జైలులను ప్రజలను నిర్బంధిస్తూ మహిళలపై హత్యాచారాలు జరుగుతున్నాయని మణిపూర్ రాష్ట్రంలో ఇప్పటికీ ఇంకా మహిళలను చిన్న పిల్లలని చూడకుండా రాక్షసుల బిజెపి నాయకులు దాడులు చేయడం మసీదులు చర్చిలు పడగొట్టడం చేస్తున్న బిజెపి ముఖ్యమంత్రి చేస్తున్న ఆ రాష్ట్ర పరిణామాలు ఏమాత్రం పట్టించుకోకుండా చోద్యంలా చూస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వము రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులకు గత కొన్ని నెలల నుండి జీతాలు కూడా సరిగా ఇవ్వకుండా కేంద్ర కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తెప్పించుకోకుండా దాసోహం అంటూ రాష్ట్రానికి రాబట్టుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెంది వచ్చిన నిధులను సక్రమమైన పద్ధతిలో కేటాయించకుండా దారి మళ్లించడం దారుణమని రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు నిధులు లేకపోగా వాటికి నిధులు కేటాయించకపోవడం వల్ల ప్రాజెక్టులు పూర్తిగా పనులు జరగకపోవడం వల్ల వాటిపై దష్టి పెట్టి పట్టించుకోని దుర్మార్గపు ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని అన్నారు.దేశంలో రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాల పైన పాలకుల పాలనపై సిపిఐ రాష్ట్ర సమితి ప్రజలకు వివరించేందుకు బస్సు యాత్రగా బయలుదేరి 26 జిల్లాల పర్యటించి ప్రజలను ఐక్యం చేసి రాబోయే ఎన్నికలలో రాష్ట్రాన్ని రక్షించండి- దేశాన్ని కాపాడండి. పిలుపునిస్తూ బస్సు యాత్రలో భాగంగా నంద్యాల జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 1వ తేదీ సాగు త్రాగు నీటి ప్రాజెక్టుల సాధనకై రాష్ట్ర సదస్సు పట్టణంలో టౌన్ హాల్లో జరుగుతుందని ఈ సదస్సుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కె.రామకష్ణ సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కా :ముప్పాళ. నాగేశ్వర రావు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఓబులేష్ ,పి రామచంద్రయ్య. డి. జగదీష్.. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ గఫూర్ ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.తులసి రెడ్డి తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరోసభ్యులు ఎన్ఎండి ఫరూక్ ,రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశర థ రామి రెడ్డి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు పాల్గొంటున్నారని జిల్లాలోని ప్రజలు రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



## ఘనంగా శ్రీశ్రీశ్రీ మారెమ్మ దేవత 30వ వార్షికోత్సవం



ఆదోని ఆగస్టు 29, మనం న్యూస్: కొలిచేవారికి కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శ్రీ శ్రీ శ్రీ మారెమ్మ దేవత 30 వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని న్యూ గాంధీనగర్‌లో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ మారెమ్మ దేవి దేవాలయంలో వేలాది భక్తాదుల మధ్య 30 వ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ సభ్యులు బొగ్గుల ఈరన్న,టీ. వీరేష్,ఆవుల సురేష్, ఎస్. కుమారస్వామి,ఎస్.నాగరాజు, గుంతకల్లు మారెప్ప, హెచ్. గోపాల్, ఆర్.ఈరన్న,టీ.గోపి,కే. సన్నీ,ఎన్కే.సోమశేఖర్ లు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. మంగళవారం రైల్వే స్టేషన్ నుండి భక్తులు చలవబ బిందెలతో, కన్యకలు కలశాలతో మారెమ్మ దేవత చిత్రపటాన్ని వాహనంపై ప్రదర్శనతో దేవాలయం వద్దకు కోలాహలంగా తీసుకువచ్చారు. అమ్మవారికి జలాభిషేకం చేపట్టి మొక్కులు తీర్చుకున్నారు. ముందుగా గణపతి పూజ,పుణ్యాహవచనము, పంచామతాభిషేకము, లలిత సహస్రనామము పలు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. సాయంత్రం గం,,6లకు పల్లకి మెత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు చెప్పుకొచ్చారు.వేద పండితుల మేధస్సుతో ఆధ్యాత్మిక ప్రవచనాలు ఆజ్ఞాపించడం జరుగుతుందని తెలిపారు.భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం , తెలుగు భాషా దినోత్సవం



నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 29. మనం న్యూస్: జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాష దినోత్సవం మంగళవారం స్థానిక కేఎన్ఎం పురపాలక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అసదుల్లా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి. రవి కష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ముందుగా ధ్యాన్ చంద్, గిడుగు శ్రీరామ్మూర్తి పంతులు చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పదవ తరగతి ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలు సాధించిన విద్యార్థులు పద్మజా భాయ్, హేమంత్ ,సోమేశ్వరరావు లకు 5000, 3000, 2000 రూపాయల నగదు బహుమతులు పాఠశాల పూర్వ విద్యార్థుల తరపున అందజేశారు. డాక్టర్ రవి కష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా చాలా ముఖ్యమని అందువలననే జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలల్లో క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసి క్రీడలను ప్రోత్సహించడం జరుగుతున్నదని తెలిపారు. తెలుగు భాషను గ్రాంథిక భాష నుండి వాడుక భాషలో తీసుకురావడానికి గిడుగు రామమూర్తి పంతులు విశేష కషి చేశారని అన్నారు. తెలుగు భాష ఔన్నత్యానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు అసదుల్లా మాట్లాడుతూ కేఎన్ఎమ్ పురపాలక పాఠశాలలో మంచి విద్య అందించడం ద్వారా చక్కటి ఫలితాలు సాధిస్తున్నామని వచ్చే సంవత్సరం ఈ పాఠశాల శతాబ్ది ఉత్సవాలు నిర్వహించుకోబోతున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పివి సుధాకర్ రెడ్డి, సోమేశుల నాగరాజు ,ఉపాధ్యక్షులు కూరా ప్రసాద్ ,పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు చిత్తలూరి రాంప్రసాద్, పాఠశాల అధ్యాపక బందం శివకుమార్, రామసుబ్బారెడ్డి, భారతి, సీతారాం రెడ్డి, తిరుపాలు, శ్రీలత తదితరులు పాల్గొన్నారు. వైష్ణవి మరియు ఇతర విద్యార్థుల సాంస్కతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ధ్యాన్ చంద్, గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కష్ణ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అసదుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు భాషా, క్రీడా దినోత్సవ వేడుకలు

ఆదోని ఆగస్టు 29, మనం న్యూస్: గిడుగు వెంకటరామమూర్తి గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక బాషలోనికి తెచ్చిన మహా మేధావని ప్రధానోపాధ్యాయులు రమేష్ నాయుడు అన్నారు. మంగళవారం ఆర్ఆర్ లేబర్ కాలనీ ఉన్నత పాఠశాలలో గిడుగు వెంకటరామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.తెలుగు ఉపాధ్యాయులు రమేష్ నాయుడు, వీరచంద్ర యాదవ్,శ్రీరాములు అధ్వర్యంలో ఉపాధ్యాయులు,విద్యార్థులతో కలిసి గిడుగు రామమూర్తి,ధ్యాన్ చాంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన తెలుగు భాషకు మరియు భారతదేశం కోసం చేసిన సేవలను కొనియాడారు.గిడుగు వెంకట రామమూర్తి జరిపిన తెలుగు భాష ఉద్యమం వల్ల చదువు అందరికి అందుబాటులోకి వచ్చిందన్నారు.అచ్చ తెలుగు చిచ్చర పిడుగు గిడుగని అన్నారు.మహనీయుని పుట్టిన రోజు తెలుగు భాషాదినోత్సవంగా జరుపుకోవడం మన అదష్టంగా భావించామన్నారు. ఉపాధ్యాయులకు శాలువ గప్పి పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు.. ద్యాన్ చంద్ క్రీడా సేవలు మరువలేనివి.ప్రపంచ ప్రఖ్యాతిగాంచి హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ క్రీడా రంగానికి అందించిన సేవలు భారత దేశ ప్రజలు ఎవ్వరు మరువలేనివని వ్యాయమ ఉపాధ్యాయుడు రామకష్ణ అన్నారు. ధ్యాన్‌చంద్ ఒలంపిక్ క్రీడోత్సవాలలో వరుసగా మూడు సార్లు స్వర్ణపథకాలు సాధించి భారత దేశ ఖ్యాతిని ప్రపంచ నలుమూలలా




చాటారన్నారు. నేటి విద్యార్థులు ధ్యాన్‌చంద్ ను స్ఫూర్తిగా తీసుకోని క్రీడలలో చురుకుగా పాల్గొని విద్యార్థులు మానసిక ఉల్లాసం పొందాలన్నారు. క్రీడలలో ముందంజలో ఉన్నవారు దేహ ధారుద్యంతో పాటూ చదువులలో కూడా ముందంజలో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులుగురురాజా, అబీదాబేగం, ఇందిరాప్రియాంక, రాజ్యలక్ష్మి, పద్మావతమ్మ, నాగేష్, రాముడు, శ్రీనివాసులు, వీరేష్, మహారాజా, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నిర్మాణ మహాసభలను జయప్రదం చేయండి




కర్నూలు ఆగస్టు 29, మనం న్యూస్: అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నిర్మాణ మహాసభలను నెల్లూరులో 12,13,14 తేదీలలో నిర్వహిస్తున్నారని,వాటిని జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర నిర్మాణ మహాసభల కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ. శ్రీరాములు గౌడ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.సోమన్న, ఎస్. షాభిర్ బాషాలు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించిందని,అందులో భాగంగానే దేశంలో నూతన జాతీయ విద్యావిధానం రద్దు కోసం, పాఠశాలల హేతిబద్దీకరణకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించామని, ఉన్నత విద్యకు శాపంగా మారిన జీఓ 77ను రద్దు చేయాలని,జీఓ వలన పీజీ చదివే విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల్లో చదివితే ఫీజులను ప్రభుత్వం ఇవ్వదని, కేవలం యూనివర్సిటీలో చదివే విద్యార్థులకు మాత్రమే ఫీజులను ప్రభుత్వం చెల్లిస్తుందని ఇది విద్యార్థులకు నష్టం జరుగుతుందని అన్నారు.అదేవిధంగా జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాల్సిన పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్నం భోజనం దూరం చేసి విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారన్నారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన నిధులను పూర్తిగా చెల్లించకుండా రకరకాల కొర్రీలు పెట్టి విద్యార్థులకు అరకొరగా చెల్లింపులు చేస్తున్నారు. చివరకు ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఉచితంగా అందించాల్సిన వైద్య విద్యను పూర్తిగా ప్రైవేట్ పరం చేసి రిజర్వేషన్లకు తూట్లు పొడుస్తున్నారని దాని వలన పేద విద్యార్థులు వైద్య విద్యనభ్యసించే వారు తీవ్రంగా నష్టపోతారని,100%ఉచితంగా వైద్య విద్యలో సీట్లను ఇవ్వాలని, కావున వెంటనే 107,108 జీవోలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. వీటన్నింటినీ చర్చించేందుకు రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి విద్యార్థి ప్రతినిధులు హాజరవుతున్నారని,ప్రొఫెసర్లు,మేధావులు, విద్యావేత్తలు హాజరవుతాన్నారని,కావున ఈ మహాసభలకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కరపత్రాలను విడుదల చేసిన వారిలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి మునిస్వామి, ఉపాధ్యక్షుడు శరత్ కుమార్, నగర అధ్యక్ష, కార్యదర్శులు చంటి, మునిస్వామి, విజయ్ యాదవ్, అశోక్, రవి,రాజశేఖర్, కళ్యాణ్ రాముడు, రంగస్వామి, శివరాజు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ, జగన్‌లకు పతనం తప్పదు:సీపీఐ





జూపాడుబంగ్లా ఆగస్టు 29 ( మనం న్యూస్): దేశంలో రాష్ట్రంలో అభివద్ధి శూన్యమని అరాచక పాలన సాగిస్తున్న మోడీ జగన్లకు రాబోయే రోజుల్లో పతనం తప్పదని సిపిఐ జిల్లా నాయకులు శ్రీనివాసులు ఎం.రమేష్ బాబు, ప్రభాకర్, అన్నారు.మంగళవారం సిపిఐ జీపు జాత జూపాడు బంగ్లాకు చేరుకుంది. ఈ జీప్ జాతను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిది సంవత్సరాల పరిపాలనలో కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ పేద ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుందని వారి శ్రమను ధారథత్వం చేస్తుందని వారు విమర్శించారు. దేశవ్యాప్తంగా మతోన్మాదాన్ని వశీకలుపుతో దళితులు మైనార్టీలు మహిళలపై కక్షసాధింపు దోరని అవలంబిస్తుందన్నారు.ప్రజాస్వామ్యాన్ని కునీ చేస్తూ రాజ్యాంగ హక్కులను, చట్టాలను అనేక పోరాటాల పలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను అదేవిధంగా ప్రభుత్వం రంగ పరిశ్రమలను సర్వనాశనం చేయడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు..ఈ ప్రభుత్వంలో మహిళలకు భద్రత లేదని మణిపూర్లో నగ్నంగా మహిళల ఊరేగిస్తూ వచ్చే చేయడం చాలా బాధాకరమైన విషయం అన్నారు.. రాష్ట్రంలో మోడి జగన్మోహన్ రెడ్డి తందానా అంటూ అభివద్ధిని మరిచి బటన్ నొక్కుడు పేరుతో లక్షల కోట్లు అప్పులు చేస్తూ పేద ప్రజలపై భారం మోపుతున్నాడని వారు విమర్శించారు.రాయలసీమ ప్రాంత అభివద్ధి ని మరిచి అమరావతి జపం చేస్తూ రాజధాని పేరుతో సమయం వధా చేసాడన్నారు. రాయలసీమ రైతంగానికి సాగు త్రాగు నీరు అందించేందుకు ఈ ఒక్క లిఫ్ట్ పథకం కూడా ప్రారంభించలేదన్నారు. ఒక కాలువ కూడా త్రవ్విన పరిస్థితి లేదన్నారు. ఈ ఇద్దరినీ ఓడించాలని వారు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1వ తేదిన నంద్యాల లో జరిగే రాష్ట్ర రైతు సదస్సు జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సీపీఐ మండల కార్యదర్శి వాహిదూదిన్,సురేష్ పాములపాడు మండల కార్యదర్శి ప్రసాద్, ప్రతాప్,. నాయకులు నరసింహ, ప్రసాద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రవేశపెట్టిన జీవోలను రద్దు చేయాలి

ఆదోని ఆగస్టు 29, మనం న్యూస్: ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన పేద వైద్య విద్యార్థులకు నష్టం చేకూర్చే విధంగా తీసుకువచ్చిన జీవో నెంబర్ 107,108 లను తక్షణమే రద్దు చేయాలని ఆర్పీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బాలు డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్ట్ అండ్ సైన్స్ కళాశాల ముఖద్వారం ముందు ప్రధాన రహదారిపై ఆర్పీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి బాలు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం అన్నగారిన వర్గాలకు 50 శాతం రాయితీ ఇవ్వాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యే విధంగా జీవోలను తీసుకురావడం సిగ్గుచేటు అన్నారు. 25% అట్టడుగు వర్గాల రిజర్వేషన్లు కల్పిస్తూ మిగతా వైద్య సీట్లను బి,సి కేటగిరి అనే విధానాన్ని తెచ్చే ప్రభుత్వమే వైద్య సీట్లను అమ్మాలి అన్న దిక్కుమాలిన చర్యను ఖండిస్తామన్నారు. అగ్రవర్ణ విద్యార్థులకు 10 శాతం రిజర్వేషన్లు




కల్పించే విధంగా తీసుకువచ్చిన విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని పేర్కొన్నారు.ఆర్పీఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నినాదిస్తున్న నినాదాలను పరిష్కరించలేని పక్షంలో ఆందోళన బాట పెట్టాల్సిన అవసరం దాగి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి రామకష్ణ, రామానాయుడు, అనిల్,రవి,పవన్,జాను,అశోక్, రామలింగ ఉన్నారు.

## శ్రీ చైతన్యలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



ఆదోని ఆగస్టు 29, మనం న్యూస్: పట్టణంలో నెలకొల్పిన శ్రీ చైతన్య-2 పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఏజీఎం సురేఖ, ఆర్ఐ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలుగు తల్లి పిడుగు వెంకట రామమూర్తి వివిధ కవులు దుర్యోధనుడు వంటి వేషధారణలో విద్యార్థులను వేషాలు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయన్నారు. ప్రిన్సిపల్ హరికష్ణ మాట్లాడుతూ తెలుగు అన్నది మాతభాష అని తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగు పద్యాల పోటీలు వ్యాస రచన పోటీలు చిత్రలేఖన పోటీలో నిర్వహించే విజేతలకు ప్రమాణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డీన్ బ్రహ్మద్ వలి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పాలకుల స్వార్థంతో ప్రజాస్వామ్యం ఖూనీ



ఆదోని, ఆగస్టు 29, మనం న్యూస్ : దేశ, రాష్ట్ర రాజకీయాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశాయని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి,సిపిఐ మండల కార్యదర్శి కల్లుబావిరాజు అన్నారు. మంగళవారం మండలంలోని విరుపాపురం గ్రామంలో సిపిఐ బస్సు జాత కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వాల్ పోస్టర్ విడుదల చేశారు. ప్రజల్లో విద్యార్థులు,కార్మికులు, కర్షకులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చేందుకే రాష్ట్ర సిపిఐ పార్టీ బస్సు జత కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, సెప్టెంబర్ 2న ఆలూరు నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు నరసప్ప, విరపాపురం గ్రామ శాఖ కార్యదర్శి మంజునాథ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడా దినోత్సవ చెస్ పోటీలు ప్రారంభం



నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 29. మనం న్యూస్: జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో రామకష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్ మరియు ఎంపిక పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ జి రవి కష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామకష్ణ విద్యా సంస్థల అధినేత మరియు జిల్లా చెస్ సంఘం చైర్మన్ డాక్టర్ రామకష్ణారెడ్డి, ఆర్ఎస్ఎస్ ప్రముఖ నాయకులు శ్రీనాథ్ అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.డాక్టర్ జి రామకష్ణారెడ్డి మాట్లాడుతూ జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి చెస్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. తమ సహకారం నిరంతరం అందజేస్తామని తెలిపారు.డాక్టర్ రవి కష్ణ మాట్లాడుతూ పోటీలలో గెలుపొందిన వారు వచ్చే నెలలో నంద్యాలలో జరగబోయే రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ టోర్నమెంట్లో పాల్గొనే నంద్యాల జిల్లా జట్టులో ఉంటారని తెలిపారు.ఆర్ఎస్ఎస్ నాయకులు శ్రీనాథ్ మాట్లాడుతూ చదరంగం మేధోసంపత్తికి సంబంధించిన క్రీడ అని అన్నారు. చదరంగం భారత దేశంలోనే కొట్టడం భారతీయుల మేధాసంపత్తికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రామసుబ్బారెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పి.వీ సుధాకర్ రెడ్డి, సోమేశుల నాగరాజు, ఉపాధ్యక్షులు కూరా ప్రసాద్, ఆర్ఎస్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్, క్రీడాకారుల తల్లిదండ్రులు కోచ్ లు పాల్గొన్నారు.నంద్యాల జిల్లా నలుమూలల ఇంటి దాదాపు 200 మంది పైగా చదరంగం క్రీడాకారులు వివిధ వయసు కేటగిరీలో జరిగిన పోటీలలో పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని గంగమ్మకు పూజలు

రుద్రవరం, ఆగస్టు 29, మనం న్యూస్: సాగు చేసిన పంటలు బాగా పండాలని,సకాలంలో వర్షాలు కురవాలని గంగమ్మకు పూజలు నిర్వహించారు. మంగళవారం రుద్రవరం సమీపంలోని తెలుగంగ ప్రధాన కాలువ కట్టపై కొలువైన గంగమ్మకు రుద్రవరం గ్రామానికి చెందిన రైతులు కులాలకు మతాలకు అతీతంగా గంగమ్మకు బోనాలు అర్పించి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రైతులందరూ వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాల నుంచి ఇలా గంగమ్మకు పూజలు నిర్వహిస్తున్నామని రైతులు తెలిపారు. ప్రస్తుతం సాగుచేసిన పంటలు వర్షాలు కురవక ఎండిపోతున్నాయని ఇలా పూజలు చేయడం వల్ల వర్షాలు సకాలంలో కురుస్తాయని రైతులు ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

## బస్సు యాత్రను జయప్రదం చేద్దాం



గోనెగండ్ల, ఆగస్టు 29. (మనం న్యూస్): రాష్ట్రాన్ని రక్షించండి. దేశాన్ని కాపాడండి, అనే నినాదంతో ఆగస్టు 17న విశాఖపట్నంలో ప్రారంభమైన బస్సు యాత్ర సెప్టెంబర్ 2వ తేదీన కర్నూలు జిల్లా పత్తికొండకు చేరుకుంటుందని ఈ బస్సు జాతను జయప్రదం చేయాలని కోరుతూ బస్సు జాతకు సంబంధించిన గోడ పత్రికలను మంగళవారం గోనెగండ్ల సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో విడుదల చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పంపన్న గౌడ్,సిపిఐ మండల కార్యదర్శి నాగప్ప, సిపిఐ నాయకులు మద్దిలేటి నాయుడు, మండల సహాయ కార్యదర్శి మునిస్వామి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోదీ అధికారంలోకి వచ్చాక దేశంలోని వ్యవస్థ లన్ని నిర్వీర్యమైపోయాయని అన్నారు. దళితులు, మైనారిటీలు, వామ పక్షాలు, కవులు, కళాకారులపై దాడుల పరంపర కొనసాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యేక హోదా, విభజన హామీలు, విశాఖ రైల్వే జోన్, కడప ఉక్కు ఫ్యాక్టరీ, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక నిధులు తదితర అంశాలలో మోడీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేసిందని విమర్శించారు. రాష్ట్రానికి తలమానికంగా నిలిచిన, 32 మంది విద్యార్థుల ప్రాణత్యాగాలు, వామపక్ష ప్రజాప్రతినిధులు పదవీ త్యాగాలతో ఏర్పాటు చేయబడిన విశాఖ ఉక్కు పరిశ్రమను సైతం అమ్మకానికి పెడితే రాష్ట్రంలోని వైసీపీ, టీడీపీ,జనసేన పార్టీలు చోద్యం చుస్తున్నాయని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో మోదీ చేసిన దుర్మార్గాన్ని ఎండగట్టడానికి సీపీఐ చేపట్టిన బస్సు యాత్ర సెప్టెంబర్ 2న పత్తికొండకు చేరుకుంటుంది కాబట్టి ఎమ్మిగనూరు నియోజవర్గం నుండి పెద్ద ఎత్తున సిపిఐ శ్రేణులు పత్తికొండకి తరలి వెళ్లాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సుధాకర్, శరత్ కుమార్, ఇలియాజ్, రాఘవ, మురళి,దినేష్ రాకేష్,రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు మాతృభాషా దినోత్సవం



కర్నూలు, ఆగస్టు 29. మనం న్యూస్ : కర్నూలులోని సిల్వర్ జూబ్లీ బిఈడి కళాశాలలో తెలుగు మాతభాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగుందం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ మియా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవహారిక తెలుగు ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి 160 వ జయంతి నీ ఘనంగా జరుపుకోవడం మన తెలుగువారందరి బాధ్యత అన్నారు. ఆయన జయంతి దినోత్సవాన్ని తెలుగు మాత భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. నాటి రోజుల్లో తెలుగు భాషకు గుర్తింపు లేదని ఉమ్మడి రాష్ట్ర ప్రజలను మదరాసీలుగానే గుర్తించేవారని ఆయన అన్నారు. గిడుగు రామ్మూర్తి ఎన్నో ఉద్యమాలు చేసి మన తెలుగు భాషకు కీర్తి ప్రతిష్టలు తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లలిత కళా సమితి అధ్యక్షులు నంది అవార్డు గ్రహీత పత్తి ఓబులయ్య సిల్వర్ జూబ్లీ బిఈడి కళాశాల ప్రిన్సిపాల్ ఆదినారాయణ రెడ్డి, కళాశాల అధ్యాపకుడు సుధీర్ రాజు ,చాత్రోపాధ్యాయులు లింగరాజు మరియు ఉపాధ్యాయ బందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకున్న జీనియస్ గ్లోబల్ స్కూల్



గోనెగండ్ల, ఆగస్టు 29. (మనం న్యూస్): గోనెగండ్ల మండల కేంద్రంలోని జీనియస్ గ్లోబల్ స్కూల్లో తెలుగు భాష దినోత్సవం సందర్భంగా జీనియస్ గ్లోబల్ స్కూలు నుండి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి తెలుగు తల్లి వేషధారణలో సాంప్రదాయక దుస్తులు ధరించి తెలుగుతనం ఉట్టిపడేలా విద్యార్థులు తెలుగు భాష గొప్పతనాన్ని తెలుపుతూ తెలుగు వెలుగు గిడుగు వెంకట రామ్మూర్తి జయంతి పురస్కరించుకొని తెలుగు భాష దినోత్సవం జరుపుకున్నారు. జీనియస్ గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపల్ జాయిభా, ఏఓ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి శుభాకాంక్షలు తెలుపుతూ తెలుగు వ్యవహారిక భాషలలో రచన చెయ్యాలని ఉద్యమించి తెలుగు సాహిత్యాన్ని సామాన్యుడికి చేరువ చేసి తెలుగు భాష వ్యాప్తికీ, సంరక్షణకు కృషి చేయాలని అన్నారు. తెలుగు భాష తియ్యదనం. తెలుగు భాష గొప్పదనం. తెలుసుకున్న వాళ్ళకి తెలుగే ఒక మూలధనం. తెలుగు వాడుక భాషా ఉద్యమ పితామహుడు బహుభాషా శాస్త్రవేత్త చిత్రకారుడు సంఘసంస్కర్త అయిన గిడుగు వెంకట రామ్మూర్తి జయంతిని తెలుగు భాష దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటున్నామన్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ జీనియస్ స్కూల్ యజమాన్యం టీచర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలి

- ఉద్యాన శాఖ అధికారిని కళ్యాణి



ప్యాపిలి, ఆగస్టు 30. మనం న్యూస్: ప్యాపిలి మండలంలోని ఊటకొండ, గోపాల్ నగరం గ్రామాలలో మంగళవారం పంట నమోదు కార్యక్రమాన్ని ఉద్యాన శాఖ అధికారిని జి. కళ్యాణి పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో పంటలు సాగు చేసిన రైతులందరూ పంటను నమోదు చేయించుకోవాలని సూచించారు. పంటలతో పాటు డ్రిప్ మరియు స్ప్రింక్లర్ లను కూడా నమోదు చేయాలని తెలిపారు. పంట నమోదు చేయించుకుంటేనే పంట నష్టపరిహారం పంటల బీమా,రాయితీతో విత్తనాలు,పంట రుణాలు, ఇతర రాయితీలు వర్తిస్తాయని తెలిపారు.అనంతరం అరటి, దానిమ్మ, చీని తోటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఊటకొండ రైతు భరోసా సిబ్బంది ఈశ్వర్ మరియు రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రిలో పనులకు రూ.3 కోట్లు మంజూరు

- ప్రభుత్వ సర్వ జన ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేవిధంగా సమీక్షలు నిర్వహిస్తాం
- జిల్లా కలెక్టర్ డా. జి. సృజన





కర్నూలు, ఆగస్ట్ 29. మనం న్యూస్: ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో సివిల్, నిర్వహణ పనుల కోసం ప్రభుత్వం రూ.3 కోట్లు మంజూరు చేసిందని, ఈ మొత్తాన్ని రోగులకు సౌకర్యవంతంగా ఉండే పనులకు మాత్రమే ఖర్చు చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఏపీఎస్ ఎమ్ఐ డిసి ఇంజనీర్లను ఆదేశించారు. మంగళవారం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలోని ధన్వంతరి కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో కర్నూలు పార్లమెంటు సభ్యులు డా. సంజీవ్ కుమార్,పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. వెంకట రంగారెడ్డి, కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. తొలుత ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకట రంగారెడ్డి, గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన యాక్షన్ టేకెన్ రిపోర్టును చదివి వినిపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటాడుతూ రాష్ట్రప్రభుత్వం మంజూరు చేసిన రూ.3 కోట్ల రూపాయలను ఇంజనీర్ల కోణంలో కాకుండా, రోగుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఖర్చు చేయాలని సూచించారు. ఆస్పత్రిలోని ఆయా విభాగాల హెచ్ ఓడిలతో మాట్లాడి అత్యవసరమైన పనులను చేయాలని సూచించారు. ముఖ్యంగా రోగులకు అవసరమైన టాయిలెట్ మరమ్మతులు, ఎలక్ట్రికల్ వర్క్స్, ఫ్లోరింగ్, ప్లంబింగ్, లిఫ్టులు,సీసీ కెమెరాలు, ఏసిల మరమ్మతులకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఇంజనీర్లను ఆదేశించారు.



వైఎస్సార్ ఆరోగ్య శ్రీ కింద వచ్చే నిధులను ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆస్పత్రులు కూడా క్లైమ్ చేసే పరిస్థితిని తీసుకురావాలన్నారు. వైఎస్సార్ ఆరోగ్య శ్రీ కింద వచ్చే నిధులు 79 శాతం ప్రైవేట్ ఆస్పత్రులకు, 21 శాతం మాత్రమే ప్రభుత్వ ఆస్పత్రులకు వెళుతున్నాయని, ఈ మొత్తం పెరగాలని, అప్పురాష్ట్రప్రభుత్వం వైద్యం మీద పెట్టిన ఖర్చుకు ఒక సార్థకత ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల శాతాన్ని మరింత మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పిహెచ్సి, సిహెచ్ సి, ఏరియా ఆసుపత్రులలో ప్రసవాల శాతంపై ప్రతి వారం చీఫ్ సెక్రటరీ సమీక్షిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నాడు నేడు కింద ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలను మార్చడంతో పాటు వైద్యుల కొరత లేకుండా రిక్రూట్మెంట్ చేస్తూ, ఎన్నో కోట్ల రూపాయలను ఖర్చు చేస్తోందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మంచి వైద్యం లభిస్తుందన్న నమ్మకాన్ని ప్రజల్లో కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత వైద్య అధికారులకు సూచించారు. ఆస్పత్రి లో ఉన్న చెత్తను సరైన సమయానికి తీసుకొని తీసుకెళ్లే విధంగా సంబంధించిన కాంట్రాక్టర్కు ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ ఆస్పత్రి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆస్పత్రి ప్రాంగణంలో ఉన్న 4 క్యాంటీన్ల వారు వారి చెత్తను కూడా ఇందులో కలుపుతున్నారని వైద్యాధికారులు కలెక్టర్ దష్టికి తీసుకొని రాగా, అలా చేస్తున్న క్యాంటీన్ల యజమానులకు ఫైన్ వెయ్యాలని కలెక్టర్ ఆదేశించారు. ఆస్పత్రిలో ఎవరంటే వారు వచ్చి వాహనాలు పార్క్ చేసి వెళ్తున్నారని, దీనిని నియంత్రించాల్సిన అవసరం ఉందని ఆస్పత్రి సూపరింటెండెంట్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ అంశంపై కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ మాట్లాడుతూ పార్కింగ్ ఫీజులు వసూలు చేయకుండా వాహనాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు సూచించారు. ఇప్పటికే టాబ్లెట్స్,పరీక్షలకు బయటకు రాసివ్వడం వల్ల రోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తెచ్చారు. శానిటేషన్, డైట్, సెక్యూరిటీ, వాషింగ్, మెడికల్ షాప్స్ తదితర ఏజెన్సీల పనితీరుపై ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ తీవ్ర అసంతప్తిని వ్యక్తం చేశారు. ఇవి సక్రమంగా పనిచేసేలా చూడాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఆస్పత్రిలో అన్ని వ్యవస్థలు సక్రమంగా పని చేసేందుకు తమ వంతు సహకారం అందిస్తామని పాణ్యం ఎమ్మెల్యే కలెక్టర్తో అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ మొదట ఆస్పత్రికి రోజుకు ఎన్ని వెహికల్స్ వస్తున్నాయో అంచనా వేయాలని అధికారులకు సూచించారు. అదే విధంగా ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా అన్ని వ్యవస్థల పని తీరును తగిన విధంగా సమీక్షిస్తామని, ప్రత్యేకంగా రోగులను మందులకు, ఇతర పరీక్షల కోసం బయటకు పంపకుండా గట్టి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. పవర్ బిల్లులు చెల్లించని ఏజెన్సీలపై కలెక్టర్, ప్రజా ప్రతినిధుల ఆగ్రహం ఆస్పత్రిలో ఎమ్మార్ఐ, సీటీస్కాన్, డయాలసిస్ తదితర సేవలను అందిస్తున్న ప్రమోదిని, ఎస్ఎల్ డయాగ్నస్టిక్స్, నెఫ్రోప్లస్ ఏజెన్సీలు ఎలక్ట్రిసిటీ బిల్లులు చెల్లించకపోవడంపై కలెక్టర్, ఎంపీ, పాణ్యం ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏజెన్సీలకు సంబంధించిన ఎలక్ట్రిసిటీ బిల్లులకు, జిజిహెచ్కు ఏంసంబంధం అంటూ కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం 15 రోజుల కిందటే బిల్లులన్నీ చెల్లించినా కూడా లక్షల రూపాయల పవర్ బిల్లులు చెల్లించకపోవడమేంటంటూ ఎంపీ, ఎమ్మెల్యే కూడా ఏజెన్సీ ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 10వ తేదీ లోపల పవర్ బిల్లులన్నీ చెల్లించాలని కలెక్టర్ ఏజెన్సీ ప్రతినిధులకు స్పష్టం చేశారు. కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ కుమార్ మాట్లాడుతూ కాంట్రాక్టర్ల కింద పని చేస్తున్న సెక్యూరిటీ, శానిటేషన్ సిబ్బందికి చట్ట ప్రకారంగా ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ ఎంతమందికి చెల్లిస్తున్నారు, అందుకు సంబంధించిన రసీదులు ఇవ్వమని గతంలో చెప్పడం జరిగిందని, అయినా ఇంతవరకు ఇవ్వలేదన్నారు. కలెక్టర్ స్పందించి వారంలోపు డైట్, సెక్యూరిటీ, శానిటేషన్ ఏజెన్సీల సిబ్బందికి చెల్లించిన ఈ సిఐ, పిఎఫ్ వివరాలను ఐడిలతో సహా తనకు నివేదిక అందజేయాలని, వీటిని కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ తో చెక్ చేయిస్తామని తెలిపారు. ఆస్పత్రిలో సోలార్ ఎనర్జీ సరఫరా చేస్తున్న వ్యక్తికి మార్కెట్ రేట్ కంటే ఎక్కువగా చెల్లిస్తూ, నెలకు 6 లక్షల 50 వేల రూపాయలు ఇస్తున్నారని కానీ అది ఎంతవరకు ఆసుపత్రికి ఉపయోగపడుతున్నదో, అందుకు సంబంధించిన కొలమానం మాత్రం లేదని ఎంపీ పేర్కొన్నారు. మన దగ్గరలోనే ఇండియా ఫేమస్ సోలార్ పార్క్ ఉందని, వారిని అభ్యర్థన చేసుకుంటే ఉచితంగా సోలార్ ఎనర్జీ ఇస్తారని ఎంపీ సూచించారు. క్యాజువాలిటీ నర్సులు దుస్తులు మార్చుకునేందుకు రూమ్,జూనియర్ డాక్టర్స్ భోజనం చేసేందుకు డైనింగ్ హాల్ల ఏర్పాటు చేయాలని ఎంపీ అధికారులను కోరారు. ఆస్పత్రి అవరణలో ఎంపీ లాండ్స్ కింద వాటర్ డిస్పెన్సింగ్ యూనిట్ ఏర్పాటు చేసేందుకు 100 %ఢ % స్థలాన్ని గుర్తించాలని, దీనికి ఆరోగ్య శ్రీ రూపకర్త అయిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి గారిని స్మరించుకుంటూ వైఎస్సార్ ప్రాంగణం అనే పేరును పెడతామని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ఫైర్ డ్రిల్ నిర్వహించాలని కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా అందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఓవర్ హెడెడ్ ట్యాంక్లను తరచూ శుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య శ్రీ కింద డేటా ఎంట్రీలో ఒక ఫైల్కి రూ. 939 ఇస్తున్నారని, ఇది చాలా ఎక్కువ అని ఎంపీ పేర్కొన్నారు. ఆస్పత్రిలో కనీసం10 జన ఓషధి స్టోర్స్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ఆస్పత్రిలో ఎక్కడ ఏ విధమైన సేవలు లభిస్తాయి అని ప్రజలకు సులువుగా తెలిసేందుకు నగరంలో ఉన్న సేవాదళ్ సంస్థ లతో మాట్లాడి వాలంటీర్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా జనరల్ వార్డు ల్లో పేషంట్స్ టాయెట్ల నిర్వహణ సరిగా లేదని, డాక్టర్ల టాయ్లెట్ల లాగా పేషెంట్ల టాయెట్స్ కూడా శుభ్రంగా ఉండాలన్నారు. పేయింగ్ బ్లాక్కి సంబంధించిన బ్లాక్ నిరుపయోగంగా ఉందని, వాటిని మరమ్మతులు చేయించి షేరింగ్ రూములు, సింగిల్ రూములుగా చేస్తే ప్రసవాలు, ఇతర వైద్య సేవలు పెరిగే అవకాశం ఉందని సూచించారు. అందుకు తగిన ఎస్టిమేట్స్ సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆక్సిజన్ ఎంత రేట్ పెట్టింకొంటున్నారని అధికారులను ఆరా తీశారు. విశాఖ లో రూ. 20 లతో కొనుగోలు చేస్తుండగా, కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో మాత్రం రూ.35.60 లతో కొంటున్నారని ఎంపీ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ అంశాన్ని పరిశీలిస్తామని కలెక్టర్ ప్రజా ప్రతినిధులకు చెప్పారు. పేషెంట్స్ కి ఇచ్చే భోజనాలు, డాక్టర్లకు ఇచ్చే భోజనాలు ఎలా ఉన్నాయో పరిశీలిస్తామని, ఎమ్మెల్యే కాటసాని భోజనాలను తెప్పించి పరిశీలించారు. క్యాంటీన్లలో పని చేసే వారు, బయటి వారు కూడా తింటున్నారని, పేషెంట్లకు మాత్రమే భోజనం అందే విధంగా వారికి స్లిప్పులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. కోడుమూరు ఎమ్మెల్యే డా.సుధాకర్ మాట్లాడుతూ ఏఎంసిలో లైట్లు, ఏసిలు పని చేయడం లేదని, పేషంట్ లకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా కచ్చితంగా ఏసిలు పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కరోనా సమయంలో ప్రారంభించుకున్న ఆక్సిజన్ ప్లాంట్స్ పని చేస్తున్నాయా లేదా అని వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫోరెన్సిక్ ల్యాబ్లో కొంత మంది లేబర్ ఎలాంటి జీతాలు లేకుండా పని చేస్తున్నారని, వారికి జీతాలు వచ్చే విధంగా ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కలెక్టర్ను కోరారు. సమావేశంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. వెంకట రంగా రెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంట్ డా.ప్రభాకర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ రామగిడ్డయ్య, కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డా.సుధాకర్, సి ఎస్ సి ఎస్ ఆర్ ఎం ఓ వెంకటేశ్వర రావు, ఏపీఎస్ ఎమ్ఐ డిసి ఈఈ, డి ఈ తదితరులు పాల్గొన్నారు.

## అటల్ పెన్షన్ యోజన అమలులో రాష్ట్రంలో కర్నూలు జిల్లా ప్రథమ స్థానం

- త్వరలో దేవనకొండ , గోనెగండ్ల, పెండేకల్లులలో ప్రారంభం కానున్న బ్యాంకులు
- టిడ్కో గృహాలకు రుణాలు మంజూరు చేయండి
- బ్యాంకులు నిర్దేశించిన ఆర్థిక లక్ష్యాలను సాధించాలి
- జిల్లా అభివద్ధిలో బ్యాంకులు భాగస్వాములు అవ్వాలి
- కర్నూలు మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ




కర్నూలు, ఆగస్టు 29. మనం న్యూస్ : జిల్లాలో బ్యాంకులకు నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలని కర్నూల్ మున్సిపల్ కమిషనర్ శ్రీ భార్గవ తేజ బ్యాంక్ అధికారులకు సూచించారు. మంగళవారం ఉదయం జిల్లా పరిషత్లోని మినీ మీటింగ్ హాల్లో మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ అధ్యక్షతన జిల్లా బ్యాంక్ అధికారులతో డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ, డిస్టిక్ లెవెల్ రివ్యూ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తుందని అందుకు సంబంధించిన అర్హత పొందిన లబ్ధిదారులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలన్నారు.. ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల వారిని ఆర్థికంగా నిలబెట్టేందుకు ప్రవేశపెట్టిన జగనన్న తోడు,జగనన్న బడుగు వికాసం,పీఎంఈజీపి, పీఎంఎంఏవై, స్టాండప్ ఇండియా, పథకాల సంబంధించి అర్హత ఉన్నవారికి యువ పారిశ్రామికవేత్తలు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు లబ్ది చేకూర్చేలా అవకాశం కల్పించాలని తెలియజేశారు. టిడ్కో గృహాల లబ్ధిదారులకు వెంటనే మార్ట్ గేజ్ డాక్యుమెంట్ సదుపాయం ఏర్పాటు చేసి రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను కమిషనర్ కోరారు. కెనరా బ్యాంక్ వారి సహకారంతో సెల్ ఫోన్ రిపేర్లు సర్వీసు, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, ద్విచక్ర వాహనాల రిపేరు, మోటార్ వైన్డింగ్, సీసీటీవీ సర్వీసింగ్ మొదలగు శిక్షణ కార్యక్రమాలు పొందిన యువత వారు ఇచ్చు సర్టిఫికెట్లను బ్యాంకు కు సమర్పించి వారి చేతరుణాలు పొంది స్వయం సమద్ధి సాధించాలని కోరారు. అటల్ పెన్షన్ యోజన పథకానికి 53,913 మంది లబ్ధిదారులని చేర్పించడం ద్వారా కర్నూలు జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానాన్ని సాధించిందని కమిషనర్ భార్గవ తేజ తెలిపారు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ చంద్ర రావు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి త్రైమాసికానికి సంబంధించి ?4,550.92 కోట్ల రుణాలు మంజూరు చేసినట్టు తెలిపారు. ఇందులో వ్యవసాయ రంగానికి 2739.58 కోట్లు మంజూరు చేసినట్లు, ఇది మొత్తం ఆర్థిక సంవత్సరానికి 40.33 శాతం గా ఉంది అని తెలియజేశారు. ఇందులో పంట రుణాలకు సంబంధించి 2050.24 కోట్లు రుణాలు మంజూరు చేసినట్లు తెలియజేశారు మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్కు నిర్దేశించిన 2082.59 కోట్ల లక్ష్యానికి గానున 806.96 కోట్లు మంజూరు చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రాధాన్యత రంగానికి సంబంధించి 3641.72 కోట్లు మంజూరు చేసినట్లు ఇది నిర్దేశించిన లక్ష్యానికి 36.20%గా ఉంది అని తెలియజేశారు. రాబోయే మూడు త్రైమాసికాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలని జిల్లా బ్యాంకు అధికారులకు లీడ్ బ్యాంకు మేనేజర్ సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న తోడు పథకాన్ని జిల్లావ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు లీడ్ బ్యాంకు మేనేజర్ తెలియజేశారు.పెండింగ్లో ఉన్న పీఎం స్వానిధి, టిడ్కో రుణాలు త్వరగా పూర్తి చేయాలని బ్యాంకర్లను కోరారు. జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి మాట్లాడుతూ కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులను మంజూరు చేశామని, జిల్లాలో ఉన్న బ్యాంకు అధికారులు సిసిఆర్సి కార్డులు ఉన్న రైతులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎం సుబ్బారెడ్డి, కెనరా బ్యాంకు రీజినల్ మేనేజర్ ఏపీ రావు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ బ్యాంక్ ఆఫీసర్ నాగప్రవీణ్, వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు మరియు అన్ని బ్యాంకుల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమరవాణాపై మంత్రాలయంలో సత్యాగ్రహం

కౌతాళం, ఆగస్టు 29. (మనం న్యూస్): కౌతాళం మండలంలోని గుడికంబాలి గ్రామంలో ఇసుక రీచ్ దగ్గర ఇసుక అక్రమ రవాణకు వ్యతిరేకంగా స్థానిక ఇసుక రీచ్ ల దగ్గరికి వెళ్లి అక్కడ జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాపై ప్రభుత్వాన్ని నిలదీశారు మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం గుడికంబాల గ్రామంలో ఇసుక రీచ్ దగ్గర మంత్రాలయం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆదోని నియోజకవర్గం ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు, ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇన్చార్జ్ బి వి. జయ నాగేశ్వర్ రెడ్డి,పత్తికొండ నియోజకవర్గం ఇన్చార్జ్ కెయీ శ్యామ్ బాబు,పరిశీలకులు శివబాల, సబితమ్మ, పాల్గొని వారు మాట్లాడు తూ ఈ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు కొత్త ఇసుక పాలసీ అంటూ ప్రజల్ని మభ్యపెట్టి అధికారంలోకి రాగానే ఇసుకని దొరక్కుండా చేసి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేకుండా చేయడం వల్ల తత్సంబంధిత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడడం జరిగిందని ఆ తర్వాత ఎక్కడికక్కడ ఇసుక రీచ్ లను నెలకొల్పి ఇసుకను అక్రమంగా పక్క రాష్ట్రాలకు తరలిస్తూ భారీగా ప్రజాధనాన్ని దోచుకుంటున్నారు. అక్రమ ఇసుక రవాణా చేస్తూన్న వారిపై చర్యలు తీసుకోవాలని కౌతాళం యస్ఐ కు పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి,తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి, తెలుగు యువత కర్నూలు జిల్లా ప్రదాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప డేని, తెలుగు రైతు జిల్లా ప్రదాన కార్యదర్శి వెంకటపతి రాజు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కోట్రేష్ గౌడ్,కోసిగి మండలం కన్వీనర్ జ్ఞానేష్, బిసి సీనియర్ నాయకులు వక్రాని వెంకటేశ్వర్లు, నాడిగేని అయ్యన్న,నాడిగేని రంగన్న, చావిడి వెంక టేశ్వర్లు,రమేష్ గౌడ్, బిసి సాధికార రాష్ట్ర సభ్యులు కురువ మల్లికార్జున, బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు మాధవరం అమర్నాత్ రెడ్డి, క్రిష్ణ మోహన్ రెడ్డి,వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులు భరద్వాజ్ శేట్టి, తెలుగు యువత జిల్లా మీడియా కోర్డినేటర్ విజయ రామిరెడ్డి,నాడిగేని మహదేవ్,పవన్ కూమర్ రెడ్డి, చిన్న భూంపల్లి మాజీ సర్పంచ్ నరసింహులు, జంపాపురం మాజీ సర్పంచ్ క్రిష్ణ రెడ్డి,ఆర్ టి యస్ ప్రోగ్రామ్ కోర్డినేటర్ దశరధిరాముడు, టి యన్ యస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చూడి శివమూర్తి, బిసి సెల్ జిల్లా కార్యదర్శి కురుగోడు, మైనారిటీ నియోజకవర్గం అధ్యక్షులు టిపుసుల్తాన్, జిల్లా కార్యదర్శి రహ్మాన్, వగరూరు అబ్దుల్ సాబ్, డాక్టర్ సెల్ అధ్యక్షులు రాజానంద్, బెళగల్ ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ రామయ్య, యస్ సి సెల్ నాయకులు విజయకుమార్, రాజా బాబు, బోగ్గుల నరసన్న,సురేంద్ర, యం పి టి సి సభ్యులు రాజు, ఉరుకుందప్ప, దేవన్న, ఐ టిడిపి బందం సల్మాన్ రాజు, మంజునాత్ డేని, నీలకంఠ, ఉసేని, చిదానంద, నాగేష్, హనుమంతు, నాలుగు మండలాలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాతృభాషా దినోత్సవ వేడుకలు



డోన్, ఆగస్టు 29, (మనం న్యూస్): డోన్ పట్టణం నందు నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ మాతభాషా దినోత్సవం మరియు క్రీడా దినోత్సవం వేడుకలు ఏజీఎం రమేష్ ఆదేశాల మేరకు ఆర్ఐ దుర్గా లక్ష్మి అధ్యక్షతన అంగరంగ వైభవంగా ప్రిన్సిపాల్ నాగరాజు ఆధ్వర్యంలో ఈ వేడుకలలో గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి మరియు ధ్యాన్చంద్ చిత్రప టానికి పూలమాలవేసి ఉపాధ్యాయులు విద్యార్థులతో కేక్ ను కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాగరాజ్ మన యొక్క తెలుగు భాష గొప్పతనం గురించి క్రీడాకారులు చదువులతో పాటు మానసిక ఉల్లాసంతో ఉండాలని అలాంటి వ్యక్తిని గౌరవిస్తూ మనంకూడా ఆ స్థాయికి వెళ్లాలని మన భారతదేశానికి ఒలంపిక్స్లో గోల్డ్ మెడల్ మూడుసార్లు తీసుకు వచ్చిన వ్యక్తి ధ్యాన్చంద్ అలాంటి వ్యక్తిని మనం ఆదర్శంగా తీసుకొని మీరు కూడా భారతదేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని అదేవిధంగా గిడుగు వెంకట రామమూర్తి తెలుగు భాషకు చేసిన సేవ ఎనలేనిది అమ్మ ప్రేమల స్వచ్ఛమైనది కన్న తల్లి లాంటిది తెలుగు భాష తెలుగు భాషలోని మాధుర్యం తేనెకన్నా తీయనిది తెలుగు భాషను గౌరవిద్దాం నేర్చుకుందాం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏవో మోహన్ గౌడ్ ఏడి రఫీ సాఫ్ట్ స్కిల్స్ నాగరాజు తెలుగు ఉపాధ్యాయులు లలితమ్మ మాధవ శంకర్ లక్ష్మణ స్వామి శ్రీవిద్య పలుగురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ఇంటింటికి జయ సూర్య



నందికొట్కూర్, ఆగస్టు 30. (మనం న్యూస్): గ్రామంల్లో ఉన్నటువంటి ప్రతి ఒక్క నిరుపేద రైతు గ్రామ సమస్యలను తెలుసుకోవడానికి ఈరోజు మేము ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహిస్తున్నాం అని నందికొట్కూరు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ రాష్ట్ర అధికార ప్రతినిధి జయ సూర్య ఈ సందర్భంగా వివరించడం జరిగింది. నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలలో భవిష్యత్తు గ్యారెంటీ ఇంటింటికి తెలుగుదేశం అనే నినాదాన్ని మాండ్ర శివానందరెడ్డి. గౌరు వెంకట్ రెడ్డి ఆదేశాల నందికొట్కూరు నియోజకవర్గం రాష్ట్ర అధికార కార్యదర్శి జయ సూర్య మంగళవారం నాడు సాయంత్రం పగిడ్యాల మండలం ఎం గణపురం గ్రామంలోహా భవిష్యత్తు గ్యారంటీ నిర్వహించడం జరిగిందని. ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమలో పగిడ్యాల మండల కన్వీనర్ పలుచని మహేశ్వర్ రెడ్డి. చంద్రేష్, రాజేష్,వేణు, రవి,శ్రీను,సుబ్బన్న,నడిపన్న,విజయకుమార్,నరేష్,శ్రీకాంత్,మస్తాన్,చందు కార్యకర్తలు తెలుగుదేశం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# జర్మనీ క్రీడాకారిణికి వింత అనుభవం..

## చీటర్.. చీటర్ అంటూ అరిచిన ప్రేక్షకులు

యూఎస్ ఓపెన్లో జర్మనీ క్రీడాకారిణి లారా సెగ్మండ్‌కు వింత అనుభవం ఎదురైంది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో ఆమె అమెరికా యువ సంచలనం కొకో గాఫ్‌తో తలపడింది. అయితే.. మ్యాచ్ సమయంలో ప్రేక్షకులు అమెను చీటర్.. చీటర్ అంటూ ఎగతాళి చేశారు. అందుకు కారణం ఏంటంటే..? మ్యాచ్ జరిగేటప్పుడు లారా ఎక్కువ సమయ తీసుకుంది. దాంతో, గాఫ్ తన సర్వ్ కోసం ఎదురు చూడాల్సి వచ్చింది. టైమ్ వేస్ట్ చేస్తున్న లారాపై గాఫ్ చైర్ అంపైర్‌కు ఫిర్యాదు కూడా చేసింది. అయినా కూడా లారా తీరు మార్చుకోలేదు సరికదా అంపైర్తో గొడవకు దిగింది.ఇదంతా గమనించిన ఫ్యాన్స్ లారాను చీటర్.. చీటర్ అని ఆటపట్టించారు. వాళ్లు అలా అరవడంతో చిర్రెత్తుకొచ్చిన ఆమె మీకు ఏమైంది? అని ఆగ్రహం వ్యక్తం చేసింది. 'ఈరోజు ప్రేక్షకులు నాతో వ్యవహరించిన తీరుతో చాలా అసంతృప్తికి లోనయ్యాను. వాళ్లు నాతో అసభ్యంగా ప్రవర్తించారు. ఒక చీటర్గా ముద్ర వేశారు. మ్యాచ్ గెలవడం కోసం నేను కావాలనే టైమ్ వేస్ట్ చేశానని వాళ్లు అనుకున్నారు. అయితే.. నేను ఒక ఫైటర్ను. ప్రేక్షకులకు వ్యతిరేకంగా ఏం చేయలేదు. ప్రశాంతంగా ఉన్నా.అయినా కూడా వాళ్లకు నేనంటే గౌరవం లేదు' అని మ్యాచ్ అనంతరం లారా వాపోయింది. అంతేకాదు తాను మ్యాచ్ ఓడిపోవడానికి ఓరకంగా ఆడియెన్సే కారణంగా అని కూడా చెప్పింది. 'నేను నిదానంగా ఆడాను అన్నది నిజమే. అందుకని నాకు చైర్ అంపైర్ టైమ్ లిమ్ప్ పలుసార్లు చెప్పింది. అయితే.. ఆడియెన్స్ తీరు నన్ను ఎంతో బాధించింది' అని లారా తెలిపింది. ఈ మ్యాచ్లో లారా తొలి రౌండ్ గెలిచింది. సొంత అభిమానులు మద్దతుతో పుంజుకున్న గాఫ్ 3-6, 6-2, 6-4తో విజయం సాధించింది.

# నేటి నుంచే ఆసియా కప్

- మినీ వరల్డ్ కప్ కోసం ఉత్కంఠ
- తొలి రెండు మ్యాచ్‌లకు రాహుల్ దూరం

న్యూఢిల్లీ,ఆగస్ట్ 29 : ఉపఖండ దేశాలు మినీ వరల్డ్ కప్‌గా భావించే ఆసియా కప్ పోటీలకు రేపటితో తెరలేవనుంది. శ్రీలంక, పాకిస్థాన్ సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నఈ టోర్నీపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఆసియా కప్‌లో సెప్టెంబర్ 2న జరిగే భారత్‌పాకిస్థాన్ మ్యాచ్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇకపోతే ఆసియా కప్ ప్రారంభానికి ముందే టీమిండియాకు పెద్ద షాక్ తగిలింది. టోర్నీలో తొలి రెండు మ్యాచ్‌లకు స్టార్ ఆటగాడు దూరం కానున్నాడు. ఈ మేరకు బీసీసీఐ సోషల్ మీడియా వేదికగా కీలక ప్రకటన చేసింది. ఈనెల 30 నుంచి ఆసియా కప్ ప్రారంభం కానుండగా.. టీమిండియా తన తొలి రెండు మ్యాచ్‌లను పాకిస్థాన్, నేపాల్ జట్లతో ఆడనుంది. అయితే చాలా కాలం తర్వాత ఆసియా కప్‌కు ఎంపికైన స్టార్ ఆటగాడు కేఎల్ రాహుల్ తొలి రెండు మ్యాచ్‌లకు అందుబాటులో ఉండటం లేదని కోచ్ రాహుల్ ద్రవిడ్ చెప్పినట్లు బీసీసీఐ ప్రకటించింది. దీంతో పాకిస్థాన్, నేపాల్‌తో ఆడే మ్యాచ్‌లకు కేఎల్ రాహుల్ దూరం కానున్నాడు. అతడి స్థానంలో టీమిండియా ఎవరికి చోటు ఇస్తుందో అన్న అంశం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా ఫైనల్ ఎలెవన్ ఎలా ఉంటుందో అని పలువురు ఉత్కంఠగా గమనిస్తున్నారు. రోహిత్, గిల్ ఓపెనర్లుగా బరిలోకి దిగితే కేఎల్ రాహుల్ మిడిలార్డర్‌లో దిగుతాడని అందరూ అంచనా వేశారు. వికెట్ కీపర్‌గా కూడా అతడే సేవలు అందిస్తాడని ఊహించారు. కానీ అనూహ్యంగా తొలి రెండు మ్యాచ్‌లకు కేఎల్ రాహుల్ అందుబాటులో ఉండటం లేదని బీసీసీఐ ప్రకటించడంతో ఇప్పుడు అతడి స్థానంలో సంజు శాంసన్‌కు అవకాశం ఇస్తారా లేదా ఇషాన్ కిషన్‌ను తీసుకుంటారా అన్నది సస్పెన్స్‌గా మారింది. వంద శాతం ఫిట్‌గా లేకపోవడంతో కేఎల్ రాహుల్‌కు మరో వారం విశ్రాంతి ఇవ్వాలని కోచ్ ద్రవిడ్ సలహా ఇచ్చినట్లు తెలుస్తోంది. వన్డే ప్రపంచకప్ ముంగిట జట్టు ఎలాంటి రిస్క్ చేయడానికి సిద్ధంగా లేదని ద్రవిడ్ చెప్పినట్లు సమాచారం. తాజా పరిణామంతో కేఎల్ రాహుల్ వారం తర్వాతే టీమిండియాతో కలవనున్నాడు. సెప్టెంబర్ 3న వన్డే ప్రపంచ కప్‌కు సెలక్టర్లు జట్టును ప్రకటించాల్సి ఉన్నందున కేఎల్ రాహుల్‌కు చోటు దక్కుతుందో లేదో వేచి చూడాలి. ఇక విరాట్ కోహ్లీ సెంచరీ కొడతాడా? జస్ప్రీత్ బుమ్రా దుమ్మురేపుతాడా? వంటి చర్చలు జరుగుతున్నాయి. మెగా టోర్నీలు అంటే చాలు పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజాం రెచ్చిపోయి ఆడతాడు. కానీ, అతడికి ఆసియా కప్‌లో మెరుగైన రికార్డు లేదు. నిరుడు టీ20 ఫార్మాట్‌లో జరిగిన ఈ టోర్నీలో అతను నిరాశపరిచారు.. ఆరు ఇన్నింగ్స్‌ల్లో68 రన్స్ చేశాడంతే. దాంతో, ప్రపంచ కప్ ముందు ఈ టోర్నీలో సత్తా చాటాలని బాబర్ భావిస్తున్నాడు. భారత ఏస్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాపైనే అందరు దృష్టి పెట్టనున్నారు. దాదాపు 11 నెలల విరామం తర్వాత ఈ యార్కర్ కింగ్ రీ ఎంట్రీ ఇవ్వడమే అందుకు కారణం. ఐర్లాండ్ సిరీస్‌తో పునరాగమనం చేసిన బుమ్రా ఆకట్టుకున్నాడు. వరుసగా రెండు మ్యాచుల్లో రెండేసి వికెట్లతో సత్తా చాటాడు. కొత్త బంతితో బ్యాటర్ల భరతం పట్టే ఈ స్టార్ పేసర్ రాకతో భారత జట్టు బలం పెరిగింది. అయితే.. ఈ టోర్నీలో బుమ్రా ఎలా రాణిస్తాడు? అనేది ఆసక్తికరంగా మారింది. వరల్డ్ కప్‌కు ముందు తన సామర్థ్యాన్ని నిరూపించుకునేందుకు ఈ టోర్నీ బుమ్రాకు ఎంతో ఉపయోగపడనుంది.



# ప్రణయ్ 'సిక్సర్'..

### కెరీర్ బెస్ట్ ర్యాంక్ సాధించిన భారత షట్లర్

బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ ర్యాంకింగ్స్‌లో భారత స్టార్ షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ సత్తాచాటాడు. అంతర్జాతీయ స్థాయిలో నిలకడగా రాణిస్తున్న అతను తాజా ర్యాంకింగ్స్లో ఆరో స్థానం దక్కించుకున్నాడు. ప్రణయ్ కెరీర్లో ఇదే అత్యుత్తమ ర్యాంక్ కావడం విశేషం. ఇటీవల ముగిసిన ప్రపంచ బ్యాడింటన్ చాంపియన్షిప్‌లో కాంస్య నెగ్గిన ప్రణయ్ తన ర్యాంక్ మెరుగుపరుచుకున్నాడు. నిరుడు డిసెంబర్ నుంచి టాప్-10 కొనసాగుతున్న ప్రణయ్ తాజాగా సిక్సర్ కొట్టాడు. తాజా ర్యాంకింగ్స్లో భారత్ నుంచి ప్రణయ్ ఒక్కడే టాప్-10లో నిలిచాడు. లక్ష్యసేన్ 12, కిడాంబి శ్రీకాంత్ 20వ ర్యాంక్లో కొనసాగుతున్నారు. వరల్డ్ చాంపియన్షిప్ క్వార్టర్ ఫైనల్లో ప్రణయ్ ఒలింపిక్ చాంపియన్ విక్టర్ అక్సెల్సన్ను మట్టికరిపించాడు.



# నేడు భగవంత్ కేసరి గణేష్ అంథెమ్

### శ్రీలీల, బాలకృష్ణ డ్యాన్సింగ్ లుక్ వైరల్

నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్లో నటిస్తున్న మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ భగవంత్ కేసరి . అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నాడు. కాజల్ అగర్వాల్ ఫీమేల్ లీడ్ రోల్లో నటిస్తుండగా.. పెండ్లి సంద్ర ఫేం శ్రీలీల, బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

గీసారి మోత మోగిపోయే అప్డేట్తో ఒస్తున్నం.. అని మేకర్స్ ఫస్ట్ సింగిల్ అప్డేట్ అందించారని తెలిసిందే. ఫస్ట్ సింగిల్ గణేష్ అంథెమ్ ప్రోమోను నేడు సాయంత్రం 4:05 గంటలకు లాంచ్ చేస్తున్నట్టు తెలియజేస్తూ.. శ్రీలీల, బాలయ్య డ్యాన్స్ లుక్ను విడుదల చేశారు. సిల్వర్ స్క్రీన్‌పై ఈ ఇద్దరి డ్యాన్స్ ఏ రేంజ్లో ఉండబోతుందోనని క్యూరియాసిటీతో ఎదురుచూస్తున్నారు సినీ జనాలు. థమన్ కంపోజిషన్లో వస్తున్న ఈ పాటపై మ్యూజిక్ లవర్స్లో అంచనాలు భారీగానే ఉన్నాయి.

బాలకృష్ణ ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్లో తెలంగాణ యాసలో డైలాగ్స్ చెబుతూ అదరగొట్టేస్తూ. బాక్సాఫీస్ శద్ద రికార్డుల మోత మోగించడం ఖాయమని చెప్పకనే చెబుతున్నాడు. భగవంత్ కేసరి మూవీ చిత్రాన్ని ఓవర్సీస్లో పాపులర్ లీడింగ్ డిస్ట్రిబ్యూషన్ హౌజ్ సరిగమ సినిమాస్ విడుదల చేయనుంది. అక్టోబర్ 18న యూఎస్‌ఏలో గ్రాండ్గా ప్రీమియర్స్ ఉండబోతున్నాయి. అక్టోబర్ 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్గా విడుదల కానుంది.ఇప్పటిదాకా రాయలసీమ యాసలో బాక్సాఫీస్ను షేక్ చేసిన బాలకృష్ణ ఈ సారి భగవంత్ కేసరిగా తెలంగాణ యాసలో ఫుల్ ఎంటర్టైన్మెంట్ అందించబోతున్నాడని గ్లింప్స్ అర్థమవుతోంది. ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్ సాహు గారపాటి, హరీష్ పెద్ది నిర్మిస్తున్నారు. అఖండ, వీరసింహారెడ్డి చిత్రాలకు గూస్ బంప్స్ తెప్పించే బీజీఎం, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించిన ఎస్ థమన్ మరోసారి సంగీతం అందిస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

మనం సినిమా





## వరలక్ష్మి శరత్‌కుమార్‌కు ఎన్ఐఏ నోటీసులు..!

### ఆ కేసులో విచారణకు..!

ప్రముఖ తమిళ నటి వరలక్ష్మి శరత్‌కుమార్‌కు నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ కేరళ విభాగం అధికారులు మంగళవారం నోటీసులు జారీ చేశారు. ఇటీవల కేరళలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. ఈ కేసుకు సంబంధించి విచారణ కోసం ఆమెకు సమన్లు పంపినట్లు తెలుస్తున్నది. ఈ కేసులో వరలక్ష్మి మాజీ ఏపీ ఆదిలింగం కీలక నిందితుడిగా ఉండగా.. అతనికి సంబంధించిన వివరాలను సేకరించేందుకు విచారణకు రావాలని పిలిచినట్లు సమాచారం. ఎన్ఐఏ అధికారులు ఆగస్టు 18న కేరళలోని విళంజియం సమీపంలో ఓ ఫిషింగ్ బోట్ నుంచి రూ.2,100కోట్ల విలువైన 300 కిలోల హెరాయిన్తో పాటు తుపాకీలను స్వాధీనం చేసుకున్నారు.ఆ తర్వాత వరలక్ష్మి మాజీ అసిస్టెంట్ సహా పలువురి ఏజెన్సీ వివిధ కేసుల కింద కేసులను నమోదు చేసింది. ఈ కేసులో ఆదిలింగంను ఎన్ఐఏ అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తుండగా.. డ్రగ్స్ సరఫరాతో వచ్చిన డబ్బులను అతడు సినిమాల్లో పెట్టుబడి పెట్టినట్లుగా జాతీయ దర్యాప్తు సంస్థ గుర్తించింది. ఈ కేసులో వరలక్ష్మికి ఏమైనా సంబంధం ఉందా? గతంలో ఈమెకు ఆదిలింగం డ్రగ్స్ సరఫరా చేశాడా? అనే వివరాలను కూడా ఎన్ఐఏ రాబట్టే అవకాశం ఉందని సమాచారం. వరలక్ష్మి శరత్‌కుమార్‌కు ఎన్ఐఏ నోటీసులు జారీ చేయడంతో తమిళ చిత్ర పరిశ్రమలో కలకలం సృష్టించింది. అయితే, నోటీసులపై నటి వరలక్ష్మి ఇంకా స్పందించలేదు.



### ధనుష్ భారీ ప్రాజెక్ట్‌లో

## కింగ్ నాగ్.!

కోలీవుడ్ గ్లోబల్ స్టార్ ధనుష్ హీరోగా ఇప్పుడు నటిస్తున్న చిత్రాల్లో మన టాలీవుడ్ దర్శకుడు వెంకీ అట్లూరితో చేసిన చిత్రం సార్ తో భారీ హిట్ అందుకోగా ఈ చిత్రం తర్వాత ధనుష్ హీరోగా మరో తెలుగు దర్శకుడు శేఖర్ కమ్ములతో వర్క్ చేయాల్సి ఉంది. మరి ఈ చిత్రం ముందే అనౌన్స్ అయినప్పటికీ కాస్త నెమ్మదించింది. ఇక ఈ చిత్రంపై లేటెస్ట్ గా స్టార్ హీరో అక్కినేని నాగార్జున పుట్టినరోజు సందర్భంగా సాలిడ్ అప్డేట్ ని మేకర్స్ అందించారు. మా పాన్ ఇండియా చిత్రంలో తమకి ఒక పవర్ హౌస్ లాంటి నటుడు కావాలి మరి దానిని మన కింగ్ కంటే బెటర్ గా ఎవరూ చేయలేరు అంటూ ఈ క్రేజీ అప్డేట్ ని ఇప్పుడు మేకర్స్ అందించారు. దీనితో ఓ ఇంట్రెస్టింగ్ మల్టీ స్టారర్ రాబోతుంది అని చెప్పాలి. ఇక ఈ చిత్రాన్ని అయితే శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ ఎల్ పి వారు అలాగే అమిగోస్ క్రియేషన్స్ వారు కలయికలో నిర్మాణం వహిస్తున్నారు.

### నితిన్ నెక్స్ రిలీజ్

## ప్లాన్ కూడా సిద్ధం

మన టాలీవుడ్ యూత్ స్టార్ నితిన్ హీరోగా యంగ్ హీరోయిన్ శ్రీలీల హీరోయిన్ గా దర్శకుడు వక్కంతం వంశీ తెరకెక్కిస్తున్న చిత్రం ఎక్స్ట్రాడినరీ మ్యాన్ కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రంపై మంచి బజ్ నెలకొనగా ఈ చిత్రం అనంతరం అయితే దర్శకుడు వేణు శ్రీరామ్ కాంబినేషన్‌లో తెరకెక్కించనున్న చిత్రం లేటెస్ట్‌గా అనౌన్స్ అయ్యిన సంగతి తెలిసిందే. మరి ఈ చిత్రంని పవన్ టైటిల్ తమ్ముడుగా అనౌన్స్ చేయడంతోనే మంచి హాట్ టాపిక్‌గా నిలవగా ఈ చిత్రం షూటింగ్ సహా రిలీజ్‌పై ఇప్పుడు లేటెస్ట్ బజ్ వినిపిస్తుంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidu pet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.